స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ-92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 145 * హైదరాబాద్ 2-6-1963 ఆదివారము * 6 పేజీలు 10 నయాపైసలు

గుంటూరు లేబర్ కాలనీలో అగ్నిప్రమాదం

5 పందల పూరిండ్లు 2 లారీలు పశువులు పొగాకు నిల్వలదగ్ధం

గుంటూరు, జూన్ 1; స్థానిక లేబర్ కాలనీలో నిన్న సాయంత్రం సంభవించిన అగ్నిప్రమాదంలో 5 పందల పూరిండ్లు, కారేమొనున పుంచబడ్డ పొగాకునిల్వలు కొన్ని పశువులు దగ్ధమయ్యాయి. ప్రమాదం సంభవించిన స్థలం దాపులలో నిలచివున్న 2 లారీలు పూర్తిగా తగులబడిపోయినవి. ఈ అగ్నిప్రమాదంలో ఒకస్త్రీ తీవ్రమైన గాయాలకు గురి అయిందని ఆమెను చికిత్సనిమిత్తం గుంటూరు ఆస్పత్రిలో చేర్చడం జరిగిందని హైద్రాబాదులోని కేంద్ర పోలీసు కార్యాలయానికి నేడు అందిన వార్తలతో పేర్కొనబడినది.

కార్పొరేషన్ కమీషనర్ పదవీ బాధ్యతలు

అడిషనల్ కమీషనర్‌కు అప్పగింత

హైదరాబాద్, జూన్ 1

నగర మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శ్రీయుత లోకనాథన్ తన అధికార బాధ్యతలను కార్పొరేషన్ అదనపు కమీషనర్ శ్రీకృష్ణమాచారి ఐ.ఎ.ఎస్‌కు నేడు అప్పగించారు. శ్రీ లోకనాథన్ 2 వ స్థానం శ్రీ యం. ఎస్. శాస్త్రిస్థానే కార్పొరేషన్ కమీషనర్‌గా నియమితులయ్యారు.

శ్రీ లోకనాథన్ స్థానే శ్రీ అబ్దుల్ ఖాదిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌గా నియమితులయ్యారు. ఆయన వచ్చే సోమవారం తమ కొత్త పదవిని స్వీకరించగలరని తెలుస్తున్నది.

జంటనగరాల సరస ధరల దుకాణాలలో ద్రవ్యాపహరణ

కార్పొరేషన్ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ వివరణ

హైదరాబాద్, జూన్ 1

నగరములోని మున్సిపల్ ఖాళీస్థలాలలోని ఆక్రమణలను తొలగించుటకై తీసుకొంటున్న తొలగింపు చర్యలను నిలుపుదల చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కార్పొరేషన్‌కు 28వ్వ ఉత్తర్వులనుజారీచేసినదని కార్పొరేషన్ కమీషనర్ శ్రీ యం. లోకనాథన్ నిన్నటి మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ ప్రశ్నోత్తరాల సమయములో ఒక ప్రశ్నకుచెప్పిన జవాబులో తెలియచేశారు.

ఈ సందర్భంలో శ్రీ కె. లక్ష్మీనారాయణ అడిగిన ప్రశ్నకు కమీషనర్ శ్రీ లోకనాథన్ తెలిపిన సమాధానములో జంటనగరాలలోని ఆక్రమణదుకాణాలను తొలగించుటకై కార్పొరేషన్ చర్యలను తీసుకొన్నదని దీనిదృష్ట్యా హైదరాబాదులో కాలిబాటలను ఆక్రమించుకొని వ్యాపారం సాగిస్తున్న 270దుకాణాలను తీసివేయటం జరిగిందని సికింద్రాబాదులో ఈ విధంగా తీసివేయబడ్డ వాటిసంఖ్య అని చెప్పారు.

నిన్న జరిగిన నగర మున్సిపల్ కార్పొరేషన్ సమావేశానికి మేయర్ శ్రీమతి కుముదినీదేవి అధ్యక్షతవహించారు. హైద్రాబాదు డివిజన్‌లోని 14 సరస ధరల దుకాణాలలోను సికింద్రాబాదు డివిజనులో ఒక సరస ధరలదుకాణములోను ద్రవ్యాపహరణ జరిగినట్లు కార్పొరేషన్ కమీషనర్ శ్రీ దేవేంద్ర పూరిగోస్వామి (సోషలిస్టు సభ్యుడు)కి తెలిపారు. హైద్రాబాదు డివిజనులోని 14 దుకాణాలలో జరిగిన ద్రవ్యాపహరణకు సంబంధించిన కేసులు పోలీసులకు నివేదించబడ్డాయని సికింద్రాబాదు డివిజన్‌లోని దుకాణంలో జరిగిన కేసు డిపార్టుమెంటు ద్వారా విచారించబడుచున్నదని ఈద్రవ్యాపహరణ కేసులలో ఒక దానికి (53 నెంబర్ సరస ధరల దుకాణానికి సంబంధించినది) కోర్టు తీర్పు యివ్వటం జరిగినదని ఆయనవివరించారు.

హైద్రాబాదు మిల్కు కమీషనరు కార్యాలయం ద్వారాస రఫరాఅయ్యే పాలలోకల్తీ జరిగినట్లుసికింద్రాబాదులో ఒక సంఘటనలో) గుర్తించ బడిందని యీ విషయం మిల్కు కమీషనరుకు తెలుపటం జరిగిందని యీక్షణము యిలా జరుగకుండా చూడవలసిందని తగు చర్యలు తీసుకొనమని ఆయనకు సూచించటం జరిగినదని మున్సిపల్ కమీషనరు శ్రీ యం. లోకనాథన్ శ్రీ దేవేంద్రపూరిగోస్వామి అడిగిన మరో ప్రశ్నకు జవాబు చెప్పారు.

శ్రీ యం. లోకనాథన్ సేవానిరతికి ప్రశంసలు

నగర మున్సిపల్ కార్పొరేషన్ అభినందన తీర్మానం

హైద్రాబాదు, జూన్ 1

మేయర్ శ్రీమతి కుముదినీదేవి అధ్యక్షతన నిన్న సాయంత్రం జరిగిన నగర మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు బదిలీ అయి వెళ్లుతున్న మున్సిపల్ కమీషనర్, శ్రీ యం. లోకనాథన్ సేవానిరతిని, కార్యదక్షతను ప్రస్తుతిస్తూ ఆయనకు అభినందనలు అందచేశారు. ఈ సందర్భంలో శ్రీ లోకనాథన్‌ను ప్రశంసిస్తూ ఉపన్యసించిన 14 మంది కార్పొరేటర్లలో శ్రీ యుతులు దేవేందర్ పూరి గోస్వామి (సోషలిస్టు) జగజీవన్ ప్రసాద్ జైస్వాల్, (యు.సి.సి. నాయకులు) సుల్తాన్ సలాహుద్దిన్ అవైసీ మజ్లిస్ ఇత్తహాదుల్ ముస్లిమిన్‌వర్గ నాయకుడు రామారావుడోకె (కాం) కలరు.

కాంగ్రెస్ మున్సిపల్ పార్టీ నాయకుడు శ్రీ ఎస్. యం. జీలానీ కమీషనరు శ్రీ లోకనాథన్ సేవా నిరతిని ప్రస్తుతిస్తూ సమావేశంలో ప్రతిపాదించిన అభినందన తీర్మానాన్ని శ్రీ శ్యాంరావు బలపరారు. శ్రీ సత్యనారాయణశాస్త్రి, శ్రీ నరసింహాచార్యులు (కాం) జగజీవన్ ప్రసాద్ ప్రభృతులు తీర్మానంలోని అంశాలను ప్రస్తావిస్తూ ప్రసంగించారు. శ్రీ లోకనాథన్ అభినందనలకు కృతజ్ఞతలు తెలుపుతూ కార్పొరేషన్ కమీషనరుగా వున్న కాలంలో చేసిన కృషిని ప్రస్తావించి యీ సందర్భములో మేయర్, కార్పొరేటర్లు తమ పూర్తిగా సహకరించారన్నారు. తామెక్కడవున్నప్పటికీ కార్పొరేషన్ పట్ల యిదే విధమైన అభిమానాన్ని కలిగివుంటామని హైద్రాబాదు తమకు స్వస్థలమని ఆయన చెప్పారు, నగర కార్పొరేషన్ బాగా అభివృద్ధిచెందగలదన్న ఆశాభావాన్ని వెల్లడించారు. తీర్మానం ఆమోదించిన అనంతరము సమావేశం వాయిదాపడింది. రాత్రి శ్రీ లోకనాథన్ గౌరవార్థం కార్పొరేషన్ ఆయనకు విడ్కోలు విందు చేసింది.

మలయా చిత్రకళా ప్రదర్శనం

ఆంధ్రసారస్వత పరిషత్ హాలులో ఉస్మానియా ఉపాధ్యక్షునిచే ప్రారంభం

హైద్రాబాదు, జూన్ 1

ఆంధ్రసారస్వత పరిషత్తు హాలులో రాష్ట్రలలితకళాఅకాడమీ ఆధ్వర్యాన యేర్పాటు చేయబడ్డ మలయా చిత్రకళాప్రదర్శనానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ డి.ఎస్. రెడ్డి నిన్న సాయంత్రము ప్రారంభోత్సవంచేస్తూ ఒకదేశ ప్రజలు మరొకదేశ ప్రజలను సరిగా అర్థంచేసుకొనుటకు కళాత్మక ప్రదర్శనాలు సాంస్కృతిక ప్రదర్శనాలు యెంతో దోహదంచేస్తాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి లలితకళాఅకాడమీ రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ ఎస్. నరోత్తమరెడ్డి యం.పి. అధ్యక్షత వహించారు.

కేంద్ర లలితకళాఅకాడమీ కార్యదర్శి శ్రీ బి.సి. సన్యాల్ చిత్రప్రదర్శన ప్రారంభోత్సవానికి హాజరైకళలను ప్రోత్సహించే విషయములో ఆంధ్రప్రదేశ్ లలితకళాఅకాడమీ చేస్తున్న కృషిని ప్రస్తుతించారు.

రాష్ట్రలలితకళాఅకాడమీ కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్త మాట్లాడుతూ లలితకళా అకాడమీ సాహిత్య అకాడమీ సంయుక్తంగాకళాత్మకప్రదర్శనాలను తరచు యేర్పాటు చేస్తున్నాయన్నారు. మలయా-భారతదేశాల సంబంధాలను ప్రస్తావించారు.

రాష్ట్ర కెమిస్టులు డ్రగిస్టుల మహాసభ

ఆంధ్రప్రదేశ్ కెమిస్టు డ్రగిస్టు అసోసియేషన్ 17వ వార్షిక మహాసభ నేడు ఉదయము 9 గంటలకు సుల్తాన్ బజారులోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో జరుగుతుంది. రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టరు డా॥ ఎ.టి.యం ఖాదిర్ సభను ప్రారంభిస్తారు.



12 వ క్వార్టీర్ల బహుమతిబాండ్లడ్రా జూబ్లీహాలులో "జి" మరియు ఎ. ఇ వరుసలవి రు. 100 రు. 5 విలువగలవి ఈ నెల మొదటి తేదీన జరిగింది,

సరిహద్దు ప్రాంతాల్లోని పాక్ ప్రజలకు సైనికశిక్షణ పథకం

రావల్పిండి, జూన్ 1

విదేశీ దురాక్రమణను ఎదుర్కోవడానికిగాను సరిహద్దు ప్రాంతాలలోని ప్రజలకు శిక్షణగరిపే నిమిత్తం పాకిస్తాన్ ప్రభుత్వము ఈ సంవత్సరకాలంలో ఒక పథకాన్ని అమలు పరుచనున్నది.

పార్లమెంటరీ కార్యదర్శి మాలిక్ మహమ్మద్ ఖాసిం నేషనల్ అసెంబ్లీలో ఈ విషయంవెల్లడించారు కానీ ఈ పథకానికి సంబంధించిన వివరాలు వెల్లడించడానికి నిరాకరించారు.

భారతదేశంనుండి ముంచుకువస్తున్న ప్రమాదాన్ని ఎదుర్కోడానికి గాను తూర్పు పాకిస్తాన్‌లో జాతీయ మిలటరీనిగానీ లేదా రక్షణ సిబ్బందిని వెలఖాల్పే ప్రతిపాదన ప్రభుత్వము ముందు ఉన్నదాఅని ఇరువురుసభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానముగా కార్యదర్శి పైవిషయం వెల్లడించారు

జోమో కెన్యాటా ప్రమాణ స్వీకారం

నైరోబి, జూన్ 1

కెన్యా,ఆఫ్రికన్ జాతీయ యూనియన్ నాయకుడు జోమో కెన్యాటా (73 సంవత్సరాలు) నేడు కెన్యా ప్రధానిగా పదవిని స్వీకరించారు. కెన్యా గవర్నర్ మాక్డొనాల్డు చేతనిచే ప్రమాణస్వీకారం జరిపించారు.

సనత్‌నగర్ యు-ఫోం ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

సుమారు 10 లక్షల వరకు ఆస్తి నష్టమై వుంటుందని అంచనా

హైద్రాబాదు, జూన్ 1

సనత్‌నగర్ పారిశ్రామికప్రాంతంలో రబ్బరు మిశ్రమ చాపలు, స్పాంజిలు మొదలయినవి ఉత్పత్తిచేయుటకయి నిర్దేశించబడ్డ యేకైక ఫ్యాక్టరియు- యు-ఫోం ఫ్యాక్టరీ ఆవరణలో నేడు ఉదయం సంభవించిన అగ్ని ప్రమాదములో కొంత మెషినరీ, ముడి పదార్థాలు, తయారయిన వస్తువులు దగ్ధమయ్యాయి. ఈ ఫ్యాక్టరీలో పనిచేయు వందమంది కార్మికులలో 30 మంది స్త్రీలుకూడ కలరు. వీరిలో యెవరూ గాయపడలేదు. నగరంలోని నాలుగు అగ్ని నిర్వాపక కేంద్రాలకు చెందిన అధికారులు సిబ్బంది అగ్ని ప్రమాదం జరిగిన తావుకు వెళ్ళి సుమారు 3 గంటల పాటు కృషిచేసి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంవల్ల వాటిల్లిన నష్టం 8 నుంచి 10 లక్షలుండగలదని అంచనా వేయబడినది.

(ఎ. ఎస్. ఎస్.)

జఫ్రుల్లాఖాన్ రష్యా పర్యటన

న్యూయార్క్, జూన్ 1

జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌వద్దనుండి ఒక సందేశం తీసుకొని వచ్చే వారం రష్యా వెళ్లాలన్న వార్తను ఐక్యరాజ్యసమితి ప్రతినిధి ఒకరుఖండించారు.

సోవియట్ ప్రభుత్వం ఆహ్వానంపై జఫ్రుల్లాఖాన్ రష్యా సందర్శించనున్నారు. కృశ్చేవ్‌ను కలుపగలరని ఆశిస్తున్నారు.

సమితిని రష్యా బహాయలు తెల్లించవలసిఉంది. ఈ ప్రశ్న జఫ్రుల్లాఖాన్ ఈ విషయాన్ని కృశ్చేవ్‌తో చర్చించవచ్చని భావిస్తున్నారు.

నగరంలోనేడు

నవ్యాంధ్ర కళాకేంద్రం, సికింద్రాబాదు సర్వసభ్య సమావేశము 2 వ తేదీన సాయంత్రం 5 గంటలకు సీతాఫలమండీలోని కళాకేంద్రం కార్యాలయ ఆవరణలో జరుగును.

బ్రహ్మపట్టణం వద్ద రేవు ఏర్పాటు

కేంద్రానికి సూచించనున్నటుల మీర్ అహమ్మదు ఖాన్ వెల్లడి

హైద్రాబాదు, జూన్ 1

రాష్ట్రంలో రేవులను అభివృద్ధి పరిచే విషయమై వచ్చేనెలలో రాష్ట్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ మీర్ అహమ్మదు అలీఖాన్, కేంద్రషిప్పింగ్ మంత్రి శ్రీ రాజబహద్దురు చర్చిస్తారు.

ఈ విషయమై చర్చించడానికి జులైలో ఢిల్లీకి రావలసిందిగా కేంద్ర షిప్పింగు మంత్రి తనను ఆహ్వానించారని శ్రీ మీరు అహమ్మదు అలీఖాన్ నేడిక్కడ విలేఖరులకు చెప్పారు.

తూర్పు గోదావరిలో బ్రహ్మపట్టణము ప్రాంతంలో కొత్తపల్లిసమీపాన ఒక కొత్త రేవును ఏర్పాటు చేసే విషయమై కేంద్ర ప్రభుత్వానికిసూచించడానికి తాను సంకల్పించానని ఆయన అన్నారు.

ఇటీవల తాను బ్రహ్మపట్టణం ప్రాంతాన్ని సందర్శించానని, ఆ ప్రదేశాన్ని రేవుగా అభివృద్ధి పరచడానికి అత్యంత అనుకూలంగా ఉందని మంత్రి చెప్పారు.

అక్కడే గోదావరి బెంగాల్ సముద్రంలోకలుస్తుదున్నారు. అక్కడే నది 30 అడుగుల లోతు ఉందనీ పోకాయానానికిఅనుకూలంగా ఉందని మీర్ అహమ్మదు అలీఖాన్ అన్నారు.

బ్రహ్మపట్టణము లో రేవుగా అభివృద్ధి పరిచే, విశాఖ పట్టణం రేవుకు అటైనట్టి ఉండదని ఆయన చెప్పారు.

ఆయుధ సహాయంపై బ్రిటను-అమెరికాల ఆసక్తి

మంత్రి శ్రీ టి. టి. కె నివరణ

లండన్, జూన్ 1

చైనా ముప్పు ఎదుర్కోవడానికి గాను భారత రక్షణసిబ్బందికి ఆయుధాలమ సమకూర్చడంలో బ్రిటన్‌కన్న ఎక్కువగా అమెరికా సిద్ధముగా ఉందన్న వార్తను భారత ఆర్థిక, రక్షణ సమన్వయ శాఖామంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఖండించారు.

బి. బి. సి. రేడియో కార్యక్రమములో అడిగిన ఒకప్రశ్నకు సమాధానమిస్తూ చైనా నుండి ఎదుర్కోవాలన్న భారత నిశ్చయం వట్ల అమెరికనులు ఆసక్తి చూపుతున్నారన్న విషయము వాస్తవమని ఆయన అన్నారు.

ఆవిషయమై లండన్‌లో ఉత్సాహం తక్కువ మోతాదులో ఉందనీ కానీ సహాయం చేయాలన్న అభిలాషపట్ల బ్రిటిష్ ప్రభుత్వం నిజాయితీతోఉందనీ కృష్ణమాచారి అన్నారు.

భారత రక్షణ ప్రణాళికలు 1965 నాటికల్లా పూర్తి అయ్యేపక్షములో. చైనా యుద్ధాన్ని ఎదుర్కోవడానికి మేము తగిన స్థాయిలో ఉండగలమన్న విశ్వాసాన్ని శ్రీ టి. టి. కె. పునరుద్ఘాటించారు.

బుడాపెస్టు ప్రదర్శనములో భారత మండపం

వేలాది ప్రజల ప్రస్తుతి

న్యూఢిల్లీ, జూన్ 1

హంగేరి రాజధానిలో జరిపిన బుడాపెస్టు అంతర్జాతీయ ప్రదర్శనలో ఏర్పాటు చేయబడ్డ భారత మండపాన్ని కొన్నివేల మంది హంగేరియా దేశస్తులు సందర్శించినట్లు ఇక్కడికి అందిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

బుడాపెస్టుప్రదర్శనంలోఇండియా పాల్గొనడం ఇదే తొలిసారి. ఈ మండపంలో 140 భారత సంస్థలకు చెందిన ప్రతినిధులు ఈ మండపంలో తమ సరుకులను ప్రదర్శించారు.

వేలాది ప్రజలు చూటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారిశ్రామిక సరుకులు ప్రపంచ స్థాయితగ్గట్టుగా ఉన్నాయని పలువురు హంగేరియా నిపుణులు ప్రశంసించారు.

విశ్వవిద్యాలయ విద్యార్థులు కళాప్రదర్శనపట్ల ఎక్కువ మోజు చూపారు. భారత దేశపు సాండిల్స్, జోళ్ళను బాలికలు ప్రస్తుతించారు.

హంగేరియా అధ్యక్షుడు డా॥ పీ. ప్రధాని కాదరు, ఆయన సతీమణి భారతదేశ మండపాన్ని సందర్శించారు. వారు ఈ మండపాన్ని మిగుల ప్రశంసించారు.

యునైటెడ్ స్టేట్సు, బ్రిటన్‌లకు రాష్ట్రపతి ప్రయాణం

ఢిల్లీ విమానాశ్రయంలో ప్రధాని, ఉపరాష్ట్రపతి ప్రభృతుల వీడ్కోలు

బొంబాయి, జూన్ 1

యునైటెడ్ స్టేట్సు,బ్రిటన్‌ల నూరుదినాలు పర్యటించుటకై వెళ్ళుతూ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రత్యేక విమానములో ఢిల్లీనుండి ఇక్కడికి ఈ రాత్రి 9...30 గంటలకువచ్చారు.

శాంతాక్రూజ్ విమానాశ్రయంలో రాష్ట్రపతికి మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ మహారాష్ట్ర ఆర్థికమంత్రి ఎస్. జి. జాత్యే సాంగతంచెప్పారు. ఇంకావిరికి స్వాగతమిచ్చినవారిలో బొంబాయి మేయర్ బందూఖువాలా ఉన్నత పౌర మరియు సైనిక అధికారులుకలరు.

రాష్ట్రపతివెంట విదేశాంగ వ్యవహారాల మంత్రాంగంలోని స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ రాష్ట్రపతి కార్యదర్శి ఎస్. దత్ సైనిక కార్యదర్శి మేజర్ జనరల్ రాజ్వాడే విదేశ వ్యవహారాల మంత్రాంగ చారిత్రక విభాగ డైరెక్టర్ డాక్టర్ ఎస్. గోపాల్ ఈ పర్యటనలో వెళ్లుతున్నారు.

జూన్ 13వ తేదీన డి రాష్ట్రపతి యునైటెడ్ స్టేట్స్ పర్యటన ప్రారంభమవుతుంది. పాలం విమానాశ్రయంలో వీరికి ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్ ప్రధాని నెహ్రూ క్యాబినెటు మంత్రులు ఎం. పి. లు సైనిక దళాల అధికార అనధికార ప్రముఖులు వీడ్కోలు ఇచ్చారు. రాష్ట్రపతి విమానంలో ఎక్కేముందు ఢిల్లీ మేయరు నూరొద్దీన్ అహ్మద్ పూలమాల వేశారు. రాష్ట్రపతి యునైటెడ్ స్టేట్సులో 9 రోజులు, బ్రిటన్‌లో 12 రోజులు గడుపుతారు. ఢిల్లీకి జూన్ 24 వరకు తిరిగివస్తారు

కానుకలు

కెన్నడీ సతీమణికి రాష్ట్రపతిరాధాకృష్ణన్ కాంగ్రా పెయింటింగును కెన్నడీ కుమారునికి ఒక కాశ్మీరు శాలువను ప్రసిడెంట్ కెన్నడీకి భారత దేశపు తివాచీని బహూకరిస్తారు. రాష్ట్రపతి ఎలిజాబెత్ రాణి ఆమెగుడుంబానికి తీసుకొని వెళ్ళే కానుకలు ప్రకటితంకాలేదు.

క్యూబాలో నూనెగనులు

కీవెస్టు, (ఫ్లోరిడా) జూన్ 1

సోవియట్ భూగర్భ శాస్త్రజ్ఞులు పశు నూనెగనులను కోబాల్టు మాంగనీస్ తదితర ఖనిజాల నిల్వలను క్యూబా రాజ్యంలో కనుగొనినారని హవానారేడియో ప్రకటించింది.

దేశాభివృద్ధిలో భాగస్వామిననే భావం వ్యక్తిలో కల్గించాలి

చెస్టర్ బౌల్స్ ఉద్ఘాటన

వాషింగ్టన్, జూన్ 1

తన దేశ అభివృద్ధిలో తానూ భాగస్వామిననే భావం ప్రతి వ్యక్తిలో కల్గించటమనేది ఆర్థికాభివృద్ధికంటే కూడా ప్రధాన విషయం, అని చెస్టర్ బౌల్స్ వక్కాణించారు.

బౌల్స్ ప్రస్తుతం ప్రెసిడెంటు కెనెడీకి సలహాదారుగా ఉన్నారు. త్వరలో భారతదేశానికి అమెరికా రాయబారిగా రానున్నారు.

తగినంత సాంఘిక ప్రగతిలేనిదే ఆర్థికాభ్యుదయం సాధించగలిగినా అమెరికా సహాయపు ముఖ్య లక్ష్యం సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు. ఆ ముఖ్య లక్ష్యమేమిటంటే పొంతకాళ్ళమీదనిలబడి తమప్రయోజనాలను రక్షించుకోటానికి తయారుగా ఉండే స్వతంత్ర రాజ్యంగా రూపొందటం, అని అన్నారాయన.

"జాతీయ అభ్యుదయంలో ఆర్థిక ప్రగతి కీలకమైనదే. అయితే ఈ అభివృద్ధి సాధనలో ప్రజలకు కలిగే ఫలితం ఏమిటన్నది అసలు విషయం" అన్నారాయన!

ప్రస్తుతం ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికన్ వ్యవహారాలలో ప్రెసిడెంట్ కెనెడీకి సలహాదారుగా పనిచేస్తున్న బౌల్స్ అంతర్జాతీయ ఆర్థిక, సాంఘికాభ్యుదయ జాతీయ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.

ఈయన వచ్చే మాసారంభంలో జూన్ కెనెత్ గాల్‌బ్రేత్ స్థానే భారతదేశంలో రాయబార పదవి స్వీకరించనున్నారు.

"జాతీయాభివృద్ధిలో తాము భాగస్వాములమనే భావ చైతన్యం, న్యాయ దృష్టి ప్రజలలో కలిగించినప్పుడే జాతీయ దృష్టి స్వాతంత్ర్యేచ్ఛ వారిలో పర్యవసిస్తుంది" అన్నారు శ్రీ బౌల్స్. "ఇట్టి సాంఘిక ప్రయోజనాలను సాధించకుండా, తలసరి ఆదాయాన్ని పెంచుకోగలిగినా-అది సక్రమంగా పంపిణీ కానప్పుడు. ధనికులకూ, పేదలకూ మధ్యఅంతరం మరింత పెరుగుతుంది. అది రాజకీయ విప్లవానికి దారితీస్తుంది" అన్నారు.

అమెరికా సహాయంపొందే దేశాలలో సంస్కరణలు, స్వయంసహాయ కృషి ప్రాముఖ్యాన్ని బౌల్స్ వక్కాణించారు. ఈ రంగాలలో ఉత్తమ కృషి చేస్తున్న దేశాలకు అమెరికా సహాయ కార్యక్రమాలలో అధిక ప్రాధాన్యం ఉంటుంది. "వారికి సహాయం ఇవ్వటం ప్రారంభమైంది" అన్నారాయన.

హైద్రాబాదు కార్పొరేషను నియోజక వర్గాల పునర్ విభజన

హైద్రాబాదు, జూన్ 1

మున్సిపల్ నియోజక వర్గాల పునర్‌విభజనతో హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ సభ్యుల సంఖ్య 94 నుంచిసభ్యులకుమారుగా 618 తగ్గుతుంది

హైద్రాబాదు డివిజన్‌కు 48 మంది సికింద్రాబాదు డివిజన్‌కు 13 మంది కార్పొరేటర్లు ఉంటారు. బహుళ్కక్కనియోజకవర్గంలోదాదాపు 15 వేల ఓటర్లు ఉండగలరు. అన్ని పరిషత్సభ్య నియోజకవర్గాలు గా ఉంటాయి. వీనిలో అరడజను సీట్లు హరిజనులకై రిజర్వు చేయబడుతవి.

అభిలభారత మద్య నిషేధ సభలు

హైద్రాబాదు నగరంలో అక్టోబరు మొదటివారంలో

హైద్రాబాదు, జూన్ 1

అక్టోబరు మొదటివారములో రెండురోజులపాటు ఇచ్చట అఖిల భారత మద్యనిషేధ కార్యకర్తల సభలు జరిగుతవి. వీనికి దేశపు అన్ని ప్రాంతాలనుండి దాదాపు మూడువేల కార్యకర్తలు హాజరవుతారు. వీనికి గుజరాత్ ముఖ్యమంత్రి డా॥ జీవరాజ్ మెహతా అధ్యక్షత వహించుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభించుటకు అంగీకరించారు. ప్లానింగ్ కమీషన్ సభ్యులు శ్రీమన్ నారాయణ, మద్రాస్ రాష్ట్ర ఆర్థికమంత్రి భక్తవత్సలం తదితరులు ఈ సభల్లో ప్రసంగిస్తారు.

హైద్రాబాదులో 12 వ బహుమతి పత్రాల లాటరీ

హైద్రాబాదు, జూన్ 1

హైదరాబాదులో జుబిలీ హాలులో ఈ వేళ ఉదయం 9 గం-లకు 12వ బహుమతి పత్రాల లాటరీ నిర్వహించబడింది.

ఇది 21/2 గంటలసేపు పట్టింది.

వందరూపాయల "జి" వరుస బహుమతిపత్రాల లాటరీలో ప్రథమ బహుమతి రూ. 25000 నిమిత్తం డ్రాను ఈ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి విమలలా గుప్తా నిర్వహించారు. ఈ వరుసలో రెండవ బహుమతుల డ్రాను శ్రీమతి అనీస్ ఫాతిమా, శాసనసభ్యుడు శ్రీ బి. రామ్‌దేవ్ నిర్వహించారు.

అయిదు రూపాయల "ఏ" వరుస బహుమతిపత్రాల లాటరీలో ప్రథమ బహుమతి నిమిత్తం డ్రాను ఆంధ్రప్రదేశ్ జాతీయ పొదుపు సంస్థ కమీషనరు శ్రీ కె. ఎస్. అనంతరామన్ నిర్వహించారు.

డ్రా ఫలితాల వివరాలు:

వందరూపాయల బహుమతి పత్రాలు (జి వరుస) మొదటి బహుమతి-003251 (రూ- 25000, ద్వితీయబహుమతులు--042652,032612 (ఒక్కొక్కటి రూ- 10000) అయిదు రూపాయల బహుమతి పత్రాలు (ఏ వరుస) ప్రథమ బహుమతి-669871 [రూ- 7500]ద్వితీయ బహుమతులు 358149, 047494 [ఒక్కొక్కటి రూ- 2,500]

సికింద్రాబాద్ కేంద్రంగా క్రొత్త రైల్వే మండలం

వచ్చే సంవత్సరం ఏర్పరచ బడుతుందని రాష్ట్ర కమ్యూనికేషన్స్ మంత్రి విశ్వాసం

హైద్రాబాదు, జూన్ 1

సికింద్రాబాద్ కేంద్రంగా క్రొత్త రైల్వే మండలం వచ్చే సంవత్సరం ఏర్పరచబడగలదన్న విశ్వాసాన్ని రాష్ట్ర కమ్యూనికేషన్స్ మంత్రి మీర్ అహ్మదఅలీఖాన్ తెలిపారు.

మధ్యతూర్పుమండలం పేర ఏర్పరచబడు ఈ క్రొత్తమండలంలో సెంట్రల్ రైల్వే యొక్క సికింద్రాబాద్ షోలాపూర్ డివిజన్‌లు దక్షిణ రైల్వే యొక్క గుంతకల్ విజయవాడ డివిజన్‌లు ఉంటాయి.

విజయవాడ మచిలీపట్టణం బ్రాడ్ గేజి సెక్షన్‌ను మిక్స్‌డ్ గేజి సెక్షన్‌గా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వము కేంద్రాన్ని కోరిందని మీర్ అహ్మదఅలీఖాన్ అన్నారు. ఈ సెక్షన్ పొడవు 30 మైళ్లు.

ప్రధాని ఇంటిముందు స్వర్ణకారుల ప్రదర్శనల ఉపసంహరణ

న్యూఢిల్లీ, జూన్ 1

మే 21వ తేదీ నుండి ప్రధాని నెహ్రూ ఇంటిముందు జైపాయింపు పద్ధతిలో జరుపుతున్న ప్రదర్శనల స్వర్ణకారులు తమ ఆందోళనను విరమించ నిర్ణయించారని అఖిల భారత స్వర్ణకార సంఘ అధ్యక్షులు కార్యదర్శులగు భవానీ శంకర్ సోనీ, అనిల్ బాబులు తెలిపారు.

చైనా ప్రవర్తనపట్ల సిలోన్ ప్రజల అసంతృప్తి

సిలోన్ ట్రిబ్యూన్ వ్యాఖ్య

కొలంబో, జూన్ 1

ఇండియా-చైనా సరిహద్దు వివాద పరిష్కారానికి కొలంబో సమావేశ రాజ్యాలు చేసిన ప్రతిపాదనల చైనా ఆమోదించకపోవడం సిలోన్‌లో గొప్ప నిరాశను కల్గించినదని సిలోన్ వామపక్ష వారపత్రిక ట్రిబ్యూన్ నేడు వ్రాసింది.

ఈ పత్రిక ఈ సరిహద్దు వివాదం సాధారణమైనది కాదని చాలా క్లిష్టమైనదని వర్ణించినది. ఈ వివాదం పరిష్కారం కారణ కాలం పొడుగునా వారు శత్రులు ఆసియా ఖండంలో ఎక్కువ చిక్కుల కల్గించే అవకాశం ఉన్నదని వ్రాసింది ఈ పత్రిక.

నాణ్యమైన
డ్రై-క్లీనింగ్, డయింగ్, లేక డార్నింగ్‌లకు
మీ బట్టలను
ఫ్యాషన్స్
ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్‌కు పంపండి

గాందారిపల్లెలో పశువుల మేతకు ప్రభుత్వానుమతి

(గోలకొండ పత్రిక విలేఖరి)

జోగిపేట, జూన్ 1

ఆందోలు తాలూకా గాందారి పల్లె గ్రామములో ప్రభుత్వ శాసనము ప్రకారం పశువుల మేతకు (గడ్డికాదు) అమ్మియున్నందున అనేక ఇబ్బందులకు గురి కావలసి వస్తున్నది. యీ మధ్యన ఆ గ్రామానికి చెందిన భూస్వాములు పేద ప్రజలకు యివ్వకుండ, పశువులకు విడువకుండా వారే ఆక్రమించుకొని ఉపయోగించుకున్నందున గ్రామములో అలజడి చెలరేగింది. పశువుల మేతకు ఇబ్బంది కలిగింది. ఆ తర్వాత ఆందోలు తాలూకా రైతు సంఘము అధికారులకు వినతి పత్రములు పెట్టుకున్నారు. రైతులు పెట్టుకున్న వినతి పత్రములపై రైతు సంఘ కార్యదర్శి శ్రీ మమ్మదు మొవులాన కోకపై మెదకు జిల్లా డిస్ట్రిక్ట్ కలెక్టరు జోగిపేట తహసీలుదారుసానుభూతితో పరిశీలించి పశువుల మేత ఇబ్బందిని గమనించి ఈ నెల 28వ తేదీన యింతవరకు పట్టాలు చేసుకున్న భూస్వాములను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పశువులు మేయుటకు అనుమతి యివ్వనట్లు అందోలు తాలూకా రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మమ్మదు మొవులాన తెలుపుతున్నారు. యీ తాలూకాలో పెద్ద భూస్వాముల వలన పేదరైతులు రైతుకూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను డిస్ట్రిక్ట్ కలెక్టరు దృష్టికి ఆయన తీసుకు వచ్చారు. డిస్ట్రిక్ట్ కలెక్టర్ పరిశీలిస్తానని హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

ప్రాగాలో ఆయుధాల విడిభాగాల తయ్యారీ అవకాశాల పరిశీలన

కేంద్ర ఉపమంత్రి శ్రీ జగన్నాథరావు రాక

హైదరాబాద్, జూన్ 1

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక రక్షణ వ్యవహారాల సమన్వయశాఖ ఉపమంత్రి శ్రీ జగన్నాథరావు రెండుదినాల మకాంపై నిన్న ఇక్కడికి వచ్చారు.

ప్రభుత్వ రంగములో నిర్వహించబడుతున్న సున్నిత పరికరాల ఫ్యాక్టరీ అగు ప్రాగాటూల్స్ ఫ్యాక్టరీలో ఆయుధాలకు పనికి వచ్చే విడిభాగాల తయ్యారీకి అవకాశం ఉన్నది లేనిది పరిశీలించడానికి తాను వచ్చానని శ్రీ జగన్నాథరావు పేర్కొన్నారు. మందుగుండు సామగ్రి పెట్టెలు, సిలెండర్లు తయారు చేస్తున్న ఆల్విన్ మెటల్ వర్క్స్‌నుకూడా ఆయన సందర్శించగలరు.

మిగ్ విమాన నిర్మాణ కర్మాగార స్థలాలైన కోరాపుట్టికి జూన్ 8న, నాసికుకు జూన్ 8న తాను రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్యతో కలిసి వెళ్ళమన్నట్లు కూడా ఆయన చెప్పారు.

నిలుకడలేని మనస్సు వెర్రితనము

- దుస్తులలోను, అభ్యాసములలోను విపరీతత్వము.
- శూన్యవీక్షణములు.
- విచారము & మనోవ్యాకులత.
- మతి మరుపు.
- అస్పష్టమైన వివేకము.
- భ్రాంతి, మతిమరుపులు.

వెర్రితనము యొక్క లక్షణములు, వీటి నన్నిటిని అంకురావస్థలోనే అణచండి.

సంప్రదించండి.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి

NAVARATNA KALPA Pharmacy: Jullundur City (India)

మల్టి కాంప్లెక్స్

ఇంజక్షను

నరముల బలహీనతకు, అనేక రకములైన విటమినుల లోపమువలన కలుగు బాధలకు,

రామ బాణము, 10 మి.లి. వయలు రు. 8-50 పోస్టేజి రు. 1-25

ఇండియన్ మెడిసిన్ హౌస్

విజయవాడ- 2.

శోభకృత్ సం॥ జ్యేష్ఠ శు॥ పంచమి తె 5-26 హస్త వ 8-11 రా వ 12-10 మొ: 1-55 వరకు (శాలివాహన శకము: 18-3-1885) 2-6-1963 ఆదివారము

శోభకృత్ సం॥ జ్యేష్ఠ శు॥ ద్వాదశి పూర్తి చిత్త సా 6-9 రా వ 12-26 మొ: 2-14 వరకు (శాలివాహన శకము: 13-3-1885) 3-6-1963 సోమవారము

"ఏను వసిష్ఠు వచనముల కాలెఱిగించితి మనంబు కలఁక విడిచి యీ జ్ఞానం బలవఱచుము పరమానందప్రదము కౌరవాన్వయ ముఖ్యా."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

2 జూన్ 1963

ఆది వారము

ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం చిత్రీకరణ ప్రయత్నం

—(o)—

సుప్రసిద్ధ దర్శక నిర్మాత శ్రీ బిమల్ రాయి హైదరాబాదు నగరములో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు 1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామాన్ని యితివృత్తముగా చేసుకొని ఒక చిత్రాన్ని నిర్మించదలచినట్లు వెల్లడించినారు. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ సంఘటనలను కథా వస్తువుగా రూపొందించదలచిన యీ చిత్రాన్ని టెక్నికలర్‌లో నిర్మించవలెనని శ్రీ బిమల్ రాయి ఉద్దేశ్యము. 1857 స్వాతంత్ర్య విప్లవ సంఘటనలను ఆధారముగా చేసుకొని సినిమాను నిర్మించఉద్దేశించినందుకు శ్రీ రాయిని అభినందించవలసియున్నది. ఇంతవరకు సమకాలిక సాంఘిక సమస్యలను మాత్రమే కథా వస్తువులుగా పరిగ్రహించి శ్రీ రాయి కమనీయమైన చిత్రరాజాలను నిర్మించినారు; కొన్నింటికిస్వయముగా దర్శకత్వము వహించినారు; స్వయముగా దర్శకత్వము వహించిన చిత్రాలు మరింత వన్నెకెక్కినవి. శ్రీ రాయిని గురించి మాట్లాడినపుడు మొదట చెప్పవలసినది ఆయన దర్శకత్వనైపుణ్యమును గురించే; దర్శకుని తరువాతనే ఆయన నిర్మాత. ప్రస్తుతము సినిమారంగమునందు చేలామణియందున్న అర్థము ప్రకారము బిమల్ రాయి "విజయవంతమైన" నిర్మాత కాదని చెప్పవలెను. ఈ విషయాన్ని శ్రీ రాయి స్వయముగా హైదరాబాదు పాత్రికేయులతో ముచ్చటించుచు స్పష్టము చేసినారు.

ఒక చిత్రాన్ని నిర్మించినపుడు తమకు బాక్సాఫీస్‌ను బ్రద్దలు కొట్టాలన్న ఉద్దేశ్యము గాని, బాక్సాఫీసుసూత్రాలను పాటించాలన్న ఆశయము గాని కలుగవని, యీ విషయములో తమది సద్దుబాటు మనస్తత్వము కాదని శ్రీ రాయి చెప్పిన మాటలు ఆయన చిత్రాలను చూసిన వారందరికిని అక్షరాల సత్యమని అవగతము కాగలదు. చిత్రనిర్మాణములో శ్రీ రాయి అనుసరించే యీమార్గము మన నిర్మాతలలో చాలమందికి నచ్చదు. ఇందుకు కారణము శ్రీ రాయి వలె కళాదృష్టితో, కళాకారునిగా చిత్రపరిశ్రమలో ప్రవేశించిన వారు అరుదు గనుక. కేవలము ధనార్జన దృష్టితో, వ్యాపార రీత్యా చిత్రనిర్మాతలయిన వారివలన "బాక్సాఫీసు" దుస్థితి యేర్పడు చున్నది.

ప్రస్తుతము నిర్మాణములో నున్న చిత్రము పూర్తయిన తరువాత ప్రథమ స్వాతంత్ర్యసంగ్రామము చిత్రాన్ని ప్రారంభించగలమని శ్రీ రాయి తెలిపినారు. శ్రీ రాయి వంటి ప్రతిభావంతుడైన, పరిణతి చెందిన దర్శకుడు యీ సాహసప్రయత్నానికి పూనుకొనడము హర్షణీయమైన సంగతి. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామము నాటి సంఘటనలలో యేదో వొక దానిని యెన్నుకొని సినిమాలు తీసిన వారు యిదివరకు లేకపోలేదు. కాని స్వాతంత్ర్య సంగ్రామమును యితివృత్తముగా, ఆధారముగా చేసుకొని యింతవరకు యెవరును చిత్రాలు నిర్మించలేదు. ఈ ఘనత శ్రీ రాయికే దక్కుచున్నది. ప్రయోజనాత్మకమైన ప్రచారాత్మకమైన, సమస్యాయుతమైన చిత్రాన్ని నిర్మించినపుడు కొన్ని యిబ్బందులు యెదురుకాక తప్పవు. ఇటువంటి చిత్రాలలో "కళ" పూర్తిగా లుప్తమయ్యే ప్రమాదము గూడ లేకపోలేదు. వాస్తవికతకు, సహజత్వానికి దూరముగాకుండా ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామపు పట్టు సడలకుండా, బిగువైన కళాఖండాన్ని, దృశ్యకావ్యాన్ని శ్రీ రాయి సృష్టించగలరని విశ్వసించు చున్నాము. హైదరాబాదు నగరములోను, నగర పరిసరాలలోను తమప్రస్తుత చిత్రానికి కావలసిన కొన్ని ప్రదేశాలను శ్రీ రాయి యెన్నిక చేసుకోవాలనుకుంటున్నారు. హైదరాబాదు నగర రామణీయకత శ్రీ రాయి సృజనాత్మక కళా కృషికి చక్కగా వినియోగపడగలదని ఆశించు చున్నాము.

భారతదేశానికి ఆయుధేతర సహాయం

పెంచాలని పాశ్చాత్య రాజ్యాలకు ముగ్గురు లేబర్ ఎం.పి.ల అభ్యర్థన

లండన్, జూన్ 1

భారతదేశానికి సైనికేతర సహాయాన్ని పాశ్చాత్య రాజ్యాలు పెంచాలని ముగ్గురు బ్రిటిష్ లేబర్ ఎం.పి.లు జాన్ స్ట్రాచి, డగ్లస్ జా, జార్జి థాంప్సన్ కోరారు.

చైనా ప్రమాదాన్ని యెదుర్కొనడానికి భారతదేశానికి ఆయుధసామగ్రి సహాయాన్ని ఇవ్వడంతోపాటు సైనికేతర సహాయాన్ని గూడా పాశ్చాత్య రాజ్యాలు హెచ్చించాలని ప్రపంచశాంతి వృద్ధికి భారతదేశం ప్రగతికీలకమైనదని భారతదేశ విజయంపట్లనే ఆసియాలో ప్రజాస్వామ్యభవిష్యత్తుఆధారపడిఉన్నదని వీరు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

భారతదేశం రక్షణ వ్యవస్థను బలపరచడానికి ఆర్థికాభివృద్ధిని త్యాగం చేయాలంటే చైనా జరిపిన దురాక్రమణ విజయవంతమైనదనే తలచాల్సి వస్తుందని ఈ కార్మిక పక్షం ఎం.పి.లు పేర్కొన్నారు.

గుజరాత్ ప్రగతి సమాజ్ నూతన కార్యవర్గం

హైదరాబాదు, జూన్ 1

గత నెల 27న జరిగిన గుజరాత్ ప్రగతి సమాజ్ సర్వసభ్య సమావేశంలో సమాజ్ నూతన కార్యవర్గానికి జరిగిన యెన్నికలలో యీ క్రింది వారు యెన్నికైనారు. అధ్యక్షులు శ్రీయుతులు ప్రేమ్‌జీ, లాల్‌జీ చాచిల్‌దాస్, సి. మెహతా. గౌరవ కార్యదర్శి శ్రీ శోకర్‌జీ లాల్‌జీ కపాడియా, సహాయ కార్యదర్శి శ్రీ విశ్వం ప్రసాద్, ఐ. దాహా, కోశాధికారి శ్రీ మత్వర్‌లాల్ జి. మెహతా, సంయుక్త కోశాధికారి శ్రీ రమణిక్ లాల్ విఠలాని.

అధ్యాపక యంత్రం

రష్యాలోని కీవ్ రేడియో ఉన్నత ఇంజనీరింగు పాఠశాలలో, అధ్యాపకుడుగా పనిచేసే ఒక యంత్రాన్ని రూపొందించారు.

ఆ యంత్రం విద్యార్థులకు పాఠాలు చెబుతుంది. ఒక లౌడ్ స్పీకరు ద్వారా అది విద్యార్థులకు వినిపిస్తుంది. అదే సమయంలో ఆ పాఠానికి సంబంధించిన ఫొటోలు, డ్రాయింగులు, తెక్కల పట్టీలు దానికి అమర్చబడి వున్న తెరమీద సినిమాలాగ కనబడుతూ వుంటాయి కూడ.

అంతేకాదు. పాఠం చెబుతూ ఆ యంత్రం మధ్య మధ్య విద్యార్థులను ప్రశ్నలు కూడా అడుగుతూ వుంటుంది. విద్యార్థులుచెప్పే సమాధానాలు ఒక మైక్రఫోన్ ద్వారా యంత్రానికి వినిపిస్తాయి. విద్యార్థులుచెప్పే సమాధానాలు సరియైనవి అవునోకాదో కూడా ఆ యంత్రం చెబుతుంది.

సమాధానం సరిగావుంటే "నీ సమాధానం రైటు" అని అది బదులు చెబుతుంది. తప్పు అయితే "తప్పు" అంటుంది.

ఒకవేళ విద్యార్థులకు ఆ ప్రశ్నకు సమాధానం తెలియకపోతే వారు ఆ యంత్రాన్నే చెప్పమని అడగవచ్చు.

అప్పుడు ఆ యంత్రం వెంటనే సమాధానం చెప్పకుండా విద్యార్థులు చేతనే సరియైన జవాబును చెప్పించడానికి మరికొన్ని సహాయక ప్రశ్నలను అడగడం ద్వారా ప్రయత్నిస్తుంది.

పరీక్షా యంత్రాలు

పైనచెప్పిన అధ్యాపక యంత్రాలే గాకుండా పరీక్షా యంత్రాలను కూడా రూపొందించారు. అని కొన్నిచోట్ల వాడబడుతున్నాయి కూడా. విద్యార్థుల కిచ్చిన హోమ్ వర్కును చెక్ చేయడం, పరీక్షలు జరపడము వగైరా పనులు ఆ యంత్రం చేస్తుంది.

ఆ యంత్రం ఒక పైపుగైటరులాగ వుంటుంది. పైపుకొట్టే మీటలు బదులు నెంబర్లు వేయబడిన దొన్నెలలాంటివి అమర్చబడి వుంటాయి. ఒక మీట నొక్కితే విద్యార్థికి నాలుగు ప్రశ్నలతోకూడిన ఒక కార్డు వస్తుంది. విద్యార్థి దానికి సమాధానం రాయాలి. తరువాత ఆ సమాధానం సరిగా వుందో లేదో తెలుసుకోడానికి ఆ యంత్రంలో ఆ కార్డుకు సంబంధించిన మరొక నెంబరు నొక్కాలి. ఆనాలుగు ప్రశ్నలకు విద్యార్థి యిచ్చిన సమాధానం సరిగ్గా వున్నట్లయితే ఆ యంత్రానికివున్న నాలుగులైట్లు వెలుగుతాయి. ఆ సమాధానాలు తప్పు అయితే, సరియైన సమాధానాలను ఆ యంత్రం చెబుతుంది.

ఈ పరీక్షా యంత్రం అమర్చబడిన క్లాసు రూములో ఒక్కొక్కసారి 20 విద్యార్థులను పరీక్ష చేయవచ్చు.

సహకార ప్రాతిపదికపై ప్రొసెసింగ్ యూనిట్లు పథకం

బ్లాక్ పెట్టుబడి అవసరాలు తీర్చటానికి యేర్పాట్లు

న్యూఢిల్లీ, జూన్ 1

పెద్దపెద్ద సహకార ప్రొసెసింగ్ యూనిట్లు యేర్పడేట్లు ప్రోత్సహించవలసిందని కేంద్ర సమాజాభివృద్ధి, సహకార మంత్రిత్వశాఖ. రాష్ట్రప్రభుత్వాలను కేంద్ర పాలితప్రాంతాలను కోరింది.

సహకార చక్కెర ఫ్యాక్టరీలు గొప్పఅభివృద్ధిని సాధించాయనిగూడా ఈ సందర్భములో ఆ మంత్రిత్వశాఖ సూచించింది. దేశంలో మొత్తము ఉత్పత్తిఅయ్యే పంచదారలో 20 శాతం ఈ ఫ్యాక్టరీలలోనే యిప్పుడు తయారుఅవుతున్నది. ఈ సహకార సంఘాల బ్లాకుపెట్టుబడి అవసరాలను తీర్చటానికి యేర్పాట్లు సంతృప్తికరముగా జరగటం యివి త్వరగా అభివృద్ధి చెందటానికిగల ముఖ్యకారణాలలో ఒకటి.

సహకార చక్కెర ఫ్యాక్టరీలకు పారిశ్రామిక ఆర్థికసహాయసంస్థ వాటి బ్లాకు పెట్టుబడి ఖర్చుగా పూహించబడిన దానిలో 60నుంచి 65 శాతము దీర్ఘకాలపు అప్పుగా యిస్తున్నది అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక సగమొత్తానికి ఒకటి మరోసగానికి రెండవది హామీలు యివ్వటంమీద ఈ అప్పును మంజూరుచేయటం ఆధారపడి వుంటుంది.

ఇతర పెద్దపెద్ద ప్రొసెసింగ్ యూనిట్లను అభివృద్ధిచేందేట్లు ప్రోత్సహించటానికిగాను వాటికి తగిన ఆర్థిక సహాయాన్ని చేయాల్సివుందని కేంద్రప్రభుత్వం చెప్పింది. అట్టిప్రొసెసింగ్ యూనిట్లబ్లాకు పెట్టుబడ అవసరాలను తీర్చటానికి చేయవలసిన యేర్పాట్లనుగురించి ప్రణాళిక రచన సంఘం, ఆర్థికమంత్రిత్వశాఖ, ఆహారం వ్యవసాయ మంత్రిత్వశాఖ, పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థతో కేంద్ర సమాజ వికాస, సహకార మంత్రిత్వ శాఖ యిటీవల చర్చించింది.

ప్రస్తుతం రాష్ట్రఆర్థిక సహాయ సంస్థలు ఒక్కొక్కయూనిట్‌కు రు. 20 లక్షల వరకు అప్పులు యిస్తగలవు. అయితే సహకార సంఘాలకు రు. 20 లక్షల వరకు దీర్ఘకాలపు అప్పులు అవసరమైతే రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థలు వాటికి యివ్వాలనీ, అవసరమైనట్లయితే రాష్ట్రప్రభుత్వాలు వాటికి పూర్తిగా పూచిపడాలనీ సూచించబడింది.

రు. 20 లక్షలకు మించిన అప్పులకయి సహకార సంఘాలు పెట్టుకొనే దరఖాస్తులను పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ వాటి యోగ్యతనుబట్టి యోచించగలదు.

పరిశ్రమలోగానీ లేదా వస్తువులలోగానీ (వీటిని గురించిన నిర్ణయాలు కేంద్ర ప్రభుత్వ కంట్రోలుక్రింద జరగాలి) వ్యాపారం చేసే సహకార ప్రొసెసింగ్ యూనిట్ల విషయములో ఒక్కొక్కదానికిగాను రు. 20లక్షలకు మించిన అప్పునకు రాష్ట్రప్రభుత్వంతో సమానముగా పూచిపడటానికిగూడా కేంద్ర ప్రభుత్వం సమ్మతించగలదు, అయితే అది దాని మంచిచెడ్డలనుబట్టి వుంటుంది.

ఇతర పెద్దపెద్ద ప్రొసెసింగ్ యూనిట్లకు పారిశ్రామిక ఆర్థికసంస్థ యిచ్చే అప్పులలో 50 శాతానికి కేంద్రప్రభుత్వము పూచిపడటం అన్నది గూడా ఆ అప్పును తీర్చటానికి తగుయేర్పాట్లు చేయటంపై ఆధారపడుతుంది. చెరుకు ఉత్పత్తిదారులకు ఆ చెరుకుకయి ఇచ్చే ధరలో తప్పనిసరి డిపాజిట్లను సహకార చక్కెర ఫ్యాక్టరీలు తగ్గిస్తుంటాయనీ, ఈ విధంగా తగ్గించిన డబ్బుతో అప్పులను తీర్చవచ్చని ఈ సందర్భంలో చెప్పవలసివున్నది.

నిర్బంధ పొదుపు పథక ఉపసంహరణకు ఉద్యమం

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం తీర్మానం

హైదరాబాదు, జూన్ 1

నిర్బంధ పొదుపు పథకాన్ని ఉపసంహరించుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికై ఉద్యమాన్ని ప్రారంభించుటకు ప్రజలు సన్నద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం కోరింది. ఈ కార్యవర్గం నాలుగు రోజుల సమావేశము మొన్నటితో పూర్తి అయింది. ఇది ఆమోదించిన తీర్మానంలో నిర్బంధ పొదుపు పథకం వల్ల మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు, రైతులు, దుకాణదారులు, వ్యాపారస్తులు మొదలగు అందరి ఇబ్బందులు హెచ్చగలవని పేర్కొన బడింది.

మరొక తీర్మానంలో ఈ కార్యవర్గం జీవితావసరవస్తువులగు కిరసనాయిలు వస్త్రాలు, కాఫీ, తేయాకు, పొగాకు, సబ్బులపై విధించబడిన ఎక్సైజు పన్నుల రద్దు చేయాలని కోరింది.

ఇంకొక తీర్మానంలో బ్యాంకులు బొగ్గు గనులు, నూనె పరిశ్రమ విదేశీ వ్యాపారాన్ని వెంటనే జాతీయము చేయాలని ప్రభుత్వాన్ని కోరింది.

సత్యాన్ని కప్పిపుచ్చడానికి పెకింగు యమయాతనలు

చైనాలో పనిచేయని కృషికి సంబంధించిన రంగంలో అయినానేరే ఒక చిన్న విజయం సాధించడము అంటూ జరిగిందా ఇక పెకింగ్ దాన్ని "బ్రహ్మాండమైన విజయం" అంటూ ఆకాశానికి ఎత్తేస్తుంది. తాము సాధించిన కార్యక్రమాలను వర్ణించడానికి వారి దృష్టిలో ఇది తప్ప మరో విశేషము దొరకలేదు.

ఎక్కడైనా ఒకసోట గోధుమలో బియ్యమో బాగా పండితే పెకింగ్ దాన్నిచైనా వ్యవసాయ రంగములో అపూర్వ ఉత్పత్తిగా పేర్కొంటుంది. టేబుల్ టెన్నిస్ ఆటగాళ్ల జట్టు చాంపియన్ షిప్పు గెల్చుకొంటే ఇక ఆ దూతగా అభివర్ణిస్తూనే ఉన్నది.

శాంతి సమస్యలను వ్యాప్తి చెయ్యడమే కాకుండా లియోషావోచీ తాము సాధించిన ప్రాంతాలలో కమ్యూనిస్టు సిద్ధాంతులలో తప్పుడు పోరులను పెంచి చారిత్ర కూడాసూలియోషావోచీ ఉత్తర వియత్నాంలో మోకిమిన్‌ల సంయుక్త ప్రకటనను "పీపుల్స్ డైలీ" పత్రిక ఒక గొప్ప విప్లవాత్మక ప్రాముఖ్యంకల పత్రంగా పేర్కొన్నది. పెకింగ్ దృష్టిలో యీ పత్రం "మార్క్సిజం - లెనినిజం" ఆ స్వచ్ఛందతను పరిరక్షించడానికి అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాలకు మద్దతు కల్పించడానికి ఉపయోగించే ఉత్తమ సాధనం.

బర్మా, కాంబోడియా, ఇండోనీషియా ఉత్తర వియత్‌నామ్‌లలో పర్యటనల మూలముగా లియోషావోచీ సాధించిన "బ్రహ్మాండమైన" విజయాలను గురించి పెకింగ్ నిర్విరామముగా ప్రచారం సాగిస్తున్న సమయములో మాస్కోలో శ్రీ కృశ్చేవ్ కొన్ని అంశాలను గురించి ప్రస్తావించడం జరిగింది. ఈ సంగతి చైనాగుర్తించక తప్పలేదు.

క్యూబా ప్రధాని డా॥ కాస్ట్రోకు స్వాగతం ఇచ్చేందుకు క్రెమ్లిన్‌లో ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ శ్రీ కృశ్చేవ్ ఇలా అన్నారు. "విప్లవానికి యుద్ధం అవసరం అని ఎవరైనాఅంటే అది పొరపాటు. యుద్ధ సమయంలో చనిపోయేదిఎక్కువగా కార్మిక కర్షక వర్గాలకు చెందిన ప్రజలే".

విప్లవానికి మద్దతు కల్పించడానికి యుద్ధం తప్పని సరిగా అవసరం అనే వాదాన్ని గురించి ప్రస్తావిస్తూ శ్రీ కృశ్చేవ్ "అది సంధి ప్రలాపం. అర్థరహితం" అన్నారు. దీనికి మార్క్సిజమ్-లెనినిజమ్‌కూ సామ్యం కుదరదు అని కూడా ఉద్ఘాటించారు శ్రీ కృశ్చేవ్.

కమ్యూనిస్టు సిద్ధాంతాలపై వ్యాఖ్యానం చెప్పడంలో అయితేనేమి ఆచరణలో సాధించడంలో అయితేనేమి తమకు ఒక్కరికే అధికారం ఉన్నదనీ, అటో ఇటో తేల్చి "తుది మాట" చెప్పే అధికారం తమదేననీ చైనా వారి అభిప్రాయం. వారివిప్లవ విధానానికి సత్యాలను కప్పిపుచ్చడానికీ వాస్తవాలను మట్టుపెట్టడానికీ ఉన్న శక్తి అనంతం. తమకు అసమ్మతముగా ఉండడంచేత, సత్యము ఒక్క చైనా ప్రభుత్వ సొమ్ము కావన్న విషయం చైనా ప్రజలకు తెలిసి పోతు దేమోనని భయపడడంచేతా శ్రీకృశ్చేవ్ విమర్శను గురించిన సమాచారము పెకింగ్‌లో పొక్కకుండా జాగ్రత్త పడ్డారు.

కాస్ట్రో రష్యా పర్యటనపట్ల పెకింగ్ మౌనం

క్యూబా ప్రధాని రష్యా పర్యటనకు సంబంధించిన చైనా పత్రికలు, పెకింగ్ రేడియో ఎలాంటివి వస్తాయో పరిశీలిస్తే చైనావారి తీరు అర్థం అవుతుంది.

క్యూబా విషయంలో అమెరికాతో వచ్చిన విభేదాలను శాంతియుతంగా పరిష్కరించడానికి శ్రీ కృశ్చేవ్ కొనసాగిస్తున్న కృషికి సంబంధించి రష్యా-చైనాల నడుమ అభిప్రాయ భేదాలున్నాయి. కాస్ట్రోకు రష్యా సహాయం చెయ్యడం మానేసిందని ఆయన్ను నడి సముద్రంలో వదిలేసిందని బులుగు చెయ్యడానికి చైనా ఎంతో ప్రయత్నిస్తూ వచ్చింది. కాని డా॥ కాస్ట్రో మాస్కో సందర్శించవెళ్ళారు. ఒక అర్థంనుంచి చైనా దృష్టిలో కాస్ట్రో మహానుభావుడు కాకుండా పోయ్యారు. ఆ యన మాస్కో వెళ్ళడం అంటే రష్యా చెప్పేది వినడానికి సిద్ధపడ్డాడన్న మాట. ఇది చైనా విప్లవ నిపుణులకు ఎంత మాత్రం సహించరాని విషయమైంది.

ఇతరులు ఎవరైనా శాంతి సాధనకై కృషి చేశారూ అంటే వారు పెకింగ్ దృష్టిలో విప్లవ వ్యతిరేకులవుతారు. డా॥ కాస్ట్రో రష్యాలో పొరొద్ద పర్యటన విషయం చైనా ప్రజలకు పూర్తిగా తెలిసిపోతే ఇంకేముంది బర్మా, కంబోడియా, ఇండోనీషియా, ఉత్తర వియత్‌నామ్‌లలో లియోషావోచీ సాధించిన "బ్రహ్మాండమైన" విజయాలకు భంగంకలుగుతుంది. వాటి ప్రాధాన్యం తగ్గిపోతుంది.

ఇందుకనే క్యూబా ప్రధాని రష్యా పర్యటనను గురించి చైనా ఏమీ మాట్లాడదు. మాట్లాడితే ఏ సత్యము బయట పడుతుందో అని వారి భయం. క్యూబా ప్రధాని రష్యాలో దాదాపు ఒక నెల రోజులపాటు ఉన్నారనీ, విప్లవానికి యుద్ధము అనవసరమని శ్రీ కృశ్చేవ్ భావిస్తున్నారనీ చైనా ప్రజానీకానికి తెలియకుండా చెయ్యడానికే పెకింగ్ పడుతున్న ఈపాట్లన్నీ.

(ఆకాశవాణి సౌజన్యంతో)

సేరిపల్లెలో చోరి

(గోలకొండ పత్రిక విలేఖరి)

జోగిపేట, జూన్ 1

ఆందోలు తాలూకా సేరిపల్లె గ్రామములో యీనెల 25వ రాత్రిన కోమటి లక్ష్మయ్య ఇంటిలో దొంగలు పడి మొత్తం 3 వందల రూపాయల విలువగల వస్తువులు దొంగిలించారు. పోలీసు వంచనామాచేసి దొంగల పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

మొహరం పండుగకు (ఈ నెల 15న) జీతముతో సెలవు

హైదరాబాదు, జూన్ 1

మొహరం పండుగ (10వ రోజు) యీ నెల 8వ తేదీన వచ్చిందని, యీ సందర్భంలో రాష్ట్ర (తెలంగాణా ప్రాంతం) దుకాణాలు, ఎస్టాబ్లిష్‌మెంట్ల చట్టం క్రింద పనిచేయు ఉద్యోగులకు ఆ రోజున జీతంతో కూడిన సెలవు దినముగా పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ప్రకటనచేసింది.

చైనాపై ఇండోనీషియా ఆక్రోశం

కాని ఈయనగారి సౌహార్ద పర్యటన ఏ మాత్రము బ్రహ్మాండమైందో వాస్తవికాంశాలను పరిశీలిస్తే తెలుస్తుంది. వీరి పర్యటన మూలముగా ఇండోనీషియాతో కలిగిన సుహృద్భావం ఎంతో కాలం నిలవలేదని ఋజువైంది. జకార్తానుంచి ఆయన వెళ్ళి వెళ్ళడంతోటే బాండుంగ్, బొగోల్, ఇంకా ఇతర ప్రదేశాలలో చైనావ్యతిరేక ప్రదర్శనలు, కలహాలు తలయెత్తాయి.

చాలా రోజులదాకా చైనా ప్రభుత్వం ఈ విషయమై నోరు మెదపలేదు. కాని కలహాలు, అల్లర్లు అణగలేదు. చైనావారి ఇళ్ళూ వాకిళ్లకు, దుకాణాలకు ఇంకా ఎక్కువగా నష్టము కలిగింది. సత్యాన్ని మరుగు పరచడానికి ఇక వీలుకాదని తేలిన తర్వాత జకార్తాలోని చైనారాయబారివిజ్ఞప్తి అందచేయడానికి ఇండోనీషియా విదేశాంగమంత్రిని సందర్శించాడు.

ఇలా చైనావారిపై ఇండోనీయా ప్రజలకు ఎందుకు కోపం వచ్చిందో చైనాలోప్రజలకు చాలారోజులదాకా తెలియ నియ్యలేదు పెకింగ్ ప్రభుత్వం. కాని సత్యం ఎంతో కాలందాగలేదు. చివరకు ఇండోనీషియాలో జరుగుతున్న అల్లర్లను గురించీ ఇతర సంఘటనలను గురించీ చైనా ప్రజలకు తెలిసిపోయింది. కాని "సుహృద్భావాన్ని" గురించిన ప్రచారము ఇంకా సాగుతూనే ఉంది. పెకింగ్ ప్రచార యంత్రాంగం అంతా ఇంకా "లియోషావో" మహాశయుని వెళ్ళినచోటల్లా "శాంతి" "స్నేహం" వెడజల్లే శాంతి పెకింగ్ రేడియో ఎలాంటిదంటే చాయో పరిశీలిస్తే చైనావారి తీరు అర్థం అవుతుంది.

క్యూబా విషయంలో అమెరికాతో వచ్చిన విభేదాలను శాంతియుతంగా పరిష్కరించడానికి శ్రీ కృశ్చేవ్ కొనసాగిస్తున్న కృషికి సంబంధించి రష్యా-చైనాల నడుమ అభిప్రాయ భేదాలున్నాయి. కాస్ట్రోకు రష్యా సహాయం చెయ్యడం మానేసిందని. ఆయన్ను నడి సముద్రంలో వదిలేసిందని బులుగు చెయ్యడానికి చైనా ఎంతో ప్రయత్నిస్తూ వచ్చింది. కాని డా॥ కాస్ట్రో మాస్కో సందర్శించవెళ్ళారు. ఒక అర్థంనుంచి చైనా దృష్టిలో కాస్ట్రో మహానుభావుడు కాకుండా పోయ్యారు. ఆ యన మాస్కో వెళ్ళడం అంటే రష్యా చెప్పేది వినడానికి సిద్ధపడ్డాడన్న మాట. ఇది చైనా విప్లవ నిపుణులకు ఎంత మాత్రం సహించరాని విషయమైంది.

ఇతరులు ఎవరైనా శాంతి సాధనకై కృషి చేశారూ అంటే వారు పెకింగ్ దృష్టిలో విప్లవ వ్యతిరేకులవుతారు. డా॥ కాస్ట్రో రష్యాలో పొరొద్ద పర్యటన విషయం చైనా ప్రజలకు పూర్తిగా తెలిసిపోతే ఇంకేముంది బర్మా, కంబోడియా, ఇండోనీషియా, ఉత్తర వియత్‌నామ్‌లలో లియోషావోచీ సాధించిన "బ్రహ్మాండమైన విజయాలకు భంగంకలుగుతుంది. వాటి ప్రాధాన్యం తగ్గిపోతుంది.

ఇందుకనే క్యూబా ప్రధాని రష్యా పర్యటనను గురించి చైనా ఏమీ మాట్లాడదు. మాట్లాడితే ఏ సత్యము బయట పడుతుందో అని వారి భయం. క్యూబా ప్రధాని రష్యాలో దాదాపు ఒక నెల రోజులపాటు ఉన్నారనీ, విప్లవానికి యుద్ధము అనవసరమని శ్రీ కృశ్చేవ్ భావిస్తున్నారనీ చైనా ప్రజానీకానికి తెలియకుండా చెయ్యడానికే పెకింగ్ పడుతున్న ఈపాట్లన్నీ.

(ఆకాశవాణి సౌజన్యంతో)

సైన్యంలో సాంకేతిక నిపుణుల నియామకానికి నూతన కార్యక్రమం

న్యూఢిల్లీ, జూన్ 1

ఇంజనీర్లు, డాక్టర్లు ఇతర సాంకేతిక నిపుణులను సైన్యంలో చేర్చుకోవడానికై వచ్చే నెలలో సాంకేతిక సంస్థలలో కేంద్రప్రభుత్వం కొత్త కార్యక్రమం ప్రారంభించనున్నది.

ఈ ఏడు 8 వేల మంది ఇంజనీరింగ్ గ్రాడుయేట్లు, 4వేల మంది డాక్టర్లు వివిధ విశ్వవిద్యాలయాలలో ఉత్తీర్ణులు కాగలరని

గోలకొండ పత్రిక వ్యాసానుబంధం

ఆదివారము 2-6-1963 హైదరాబాదు

భారత - చైనా సరిహద్దు మధ్యరంగం

మధ్యరంగంలో ఉత్తరదిశ నుంచి దక్షిణ దిశవరకూ భారత సరిహద్దు ప్రాంతాలివి. పంజాబులో కాంగ్రా జిల్లాలో స్పిటీ సబ్ డివిజన్, హిమాచలప్రదేశ్‌లో బషార్ ప్రాంతమూ, ఉత్తర ప్రదేశ్‌లో యిప్పుడు ఉత్తర కాశీఅని పిలవబడుతున్న తెహ్రీ గర్హ్వాల్, అల్మోరా జిల్లా.

స్పిటీ విస్తీర్ణం 2500 చదరపు మైళ్ళు. దీనికి అన్నివైపులా ఎత్తైన పర్వతాలున్నాయి. ఆవి ఋతుపవనాలకు అడ్డుతగలటంతో స్పిటీలోయలో వర్షపాతం చాలా తక్కువ. శీతాకాలంలో యిక్కడ హెచ్చుగా మంచు కురుస్తుంది. తట్టుకోలేనంతగా, గాలులువీస్తాయి అప్పుడు అక్కడి ప్రజలు బయటకు రానేరారు. సముద్ర మట్టానికి యిదిచాలా ఎత్తుగా వుండడంవల్ల వర్షపాతం తక్కువ కావడంవల్ల యిక్కడ చెట్టుచేమలు తక్కువ.

బషార్ విస్తీర్ణం 3800 చదరపు మైళ్ళు. ఇది స్పిటీకంటే తక్కువ ఎత్తైనవైనా, యిక్కడ రాతి కొండలు హెచ్చు.

తెహ్రీ గర్హ్వాల్, గర్హ్వాల్, అల్మోరాలు పర్వతప్రాంతాలు. గర్హ్వాల్‌లో నందాదేవి, బద్రీనాథ్ పర్వతశ్రేణులు ముఖ్యమైనవి. నందాదేవి శ్రేణిలో నందాకోట్, త్రిశూల్ శిఖరాలూ, బద్రీనాథ్ శ్రేణిలో బద్రీనాథ్, కేదార్‌నాథ్ శిఖరాలూ ప్రసిద్ధిచెందినవి. అల్మోరా జిల్లాలో పంచోలి పర్వతశ్రేణి పెద్దది. ఆశ్రేణిలో ఉన్నత శిఖరం ఎత్తు 22,650 అడుగులు.

ప్రజలు

స్పిటీ జనాభా చాలా తక్కువ. ఆరువేలు మాత్రమే. వారు పసుపు పచ్చటిరంగుకి చెందిన జాతులు. స్పిటీ లోయలో బౌద్ధ విహారాలు హెచ్చుగా వున్నాయి. కుటుంబంలో అందరికంటె చిన్న కుమారుడు లామా అవుతాడు.

బషార్ ప్రాంతం జనాభా సుమారు ఒకలక్ష. వారిలో చాలా మంది హిందువులే. ఇక్కడ గుర్లా, గోపురాలూ ఎక్కువ. తాము రాజపుత్ర వంశానికి చెందామని వారు చెప్పుకుంటారు. విధవా వివాహాలను సమ్మతించడంలో వారు తమ కులాన్ని పోగొట్టుకున్నారు.

గర్హ్వాల్, అల్మోరాలలో జనాభా కూడా రాజపుత్రులే. వారిని భీతీలనీ, రోమలనీ వ్యవహరిస్తారు. తెహ్రీగర్హ్వాల్, అల్మోరాలలో ఉత్తర ప్రాంతాలలో ఘటియాలున్నారు. వారి సంఖ్య దాదాపు 40వేలు. వారు హిందువులే. వీరు కృషికాయులు వ్యాపారంలో వారికి అందెవేసిన చెయ్యి. వేసవికాలంలో టిబెట్ లోయలలో వీరు వ్యాపారం చేస్తూవుంటారు. ఇండియానుంచి వారు ఆహార ధాన్యాలూ, రాగి, ఇనుము పొగాకు, పంచదార, వెండి వస్తువులూ తీసుకువెళ్ళి టిబెట్‌లో విక్రయిస్తారు. అక్కడినుంచి బోరాక్స్ ఉప్పు, ఉన్నీ, గుర్రపు పిల్లలూ, గొర్రెలూ, మేకలనూ ఇండియాకు తీసుకువస్తారు. అక్కడి వ్యాపారులకూ, వీరికి సన్నిహిత వ్యాపార సంబంధాలున్నాయి. సంప్రదాయసిద్ధంగానున్న ఈ వ్యాపారాన్ని గురించి 1954కూడా సంవత్సరపు భారత చైనాఒప్పందంలోకూడా పేర్కొని ఆమోదించడం జరిగింది. కాని 1962లో యీ ఒప్పందానికి కాలదోషం పట్టకముందే, చైనీయులు భారత వ్యాపారులపై నిషేధాలు విధించి వారి వ్యాపారానికి స్వస్తి చెప్పించారు.

—రచన—

డా॥ కె.గోపాలాచారి

భారత వాదం ప్రకారం, భారత-చైనా సరిహద్దు మధ్యరంగం నిడివి 850మైళ్ళు అదిలడఖ్‌ం పంజాబు, టిబెట్‌ల కూడలి స్థానం నుంచి ఆల్మోరా జిల్లా, నేపాల్ టిబెట్‌ల కూడలి స్థానం వరకూ విస్తరించివుంది. ఈసరిహద్దు సహజ సిద్ధంగా ఏర్పడినది. పర్వతశ్రేణులలో ప్రధానమైన కనుమలు షిప్కి, మనానిటీ, కుంగ్రీ బింగ్రీ, దర్మా, లిపులేఖ్, 1954వ సంవత్సరపు భారత-చైనా సరిహద్దు ఒప్పందంక్రింద వీటిని సరిహద్దు కనుమలుగా గుర్తించింది.

భారత-చైనా సరిహద్దు రేఖ మధ్యరంగాన్ని గురించి భారత చైనా వాదాలమధ్య మూడుబోట్ల వ్యత్యాసాలున్నాయి. స్పిటీ ప్రాంతంతో దాదాపు 30 చదరపు మైళ్ళ విస్తీర్ణాన్ని, తెహ్రీ గర్హ్వాల్‌లోని నిలాంగ్ జఛాంగ్ ప్రాంతంలో దాదాపు 200 చదరపు మైళ్ళ ప్రాంతాన్నీ, గర్హ్వాల్, అల్మోరాలలో బారాహోటీ, సంగ్చుమల్లా లప్థల్ ప్రాంతాలలో దాదాపు 300 చదరపు మైళ్ళ ప్రాంతాన్నీ చైనా తనవిగా ప్రకటించింది.

భారత వాదాన్ని సంప్రదాయమూ, సంధులూ సమర్థిస్తున్నాయి. ఆ ప్రాంతాలలో భారత పాలన అనాదిగా వుండేదనడానికి ఫోటోలెంత సాక్ష్యముంది.

ప్రాచీన కాలంలో స్పిటీ ప్రాంతాన్ని ఒక హిందూ రాజవంశము పాలించింది. ఆరాజులు తమ పేర్ల చివరసేర అన్న బిరుదును కలిపేవారు. కాలక్రమేణా, సది లడఖ్‌లో భాగమయింది. ఆది 1846 లో బ్రిటిషు వారి హస్తగతమయింది.

స్పిటీ-పాలీ పర్వత శ్రేణి మీదుగా వెళ్ళే యీ సరిహద్దురేఖ సంప్రదాయ సిద్ధమైనదని ప్రాచీన లడఖ్ పత్రాలనుబట్టి నిరూపితమవుతోంది. స్పిటీలోయలో పరుసగా 1821, 1849 లలో పర్యటన జరిపిన అలెగ్జాండర్ గెరార్డ్, డబ్ల్యు. పి. హేలు కూడా యిదే సంప్రదాయసిద్ధమైన సరిహద్దు అని వ్రాశారు. 1876, 1880 లలో ప్రచురితమైన ఫ్రెంచి, జర్మన్ పటాలలో కూడా యిదే భారత, చైనా దేశాలమధ్య సంప్రదాయ సిద్ధమైన సరిహద్దుగా చూపబడింది.

స్పిటీ లడఖ్‌లో భాగంగా వున్నప్పుడు దానిని లవఖ్ నుంచి వచ్చిన గవర్నర్ గవర్నర్ పాలించే వారు. తరువాత బ్రిటిషువారు దానిని పంజాబులో కాంగ్రా జిల్లాలో కలిపారు. చైనా దేశీయాంగ మంత్రిత్వశాఖ 1947 డిసెంబరులో తెలుపరించిన చైనా పటంలో ప్రాంతాల పటంలో కూడ భారత-చైనా సరిహద్దు రేఖ స్పిటీ-పాలీ పర్వతశ్రేణి గుండా వెళుతోందని చూపబడింది.

సరిహద్దు కనుమలు

షిప్కి సరిహద్దు కనుమ అని ఆ ప్రాంతాలలో పరుసగా 1818, 1819, 1929లలో పర్యటించిన అలెగ్జాండర్ గెరార్డ్, డాక్టర్ గుట్జూఫ్, ఇ. వి. వేక్ ఫీల్డులు తమ రచనలలో పేర్కొన్నారు. ఆ కనుమవరకూగల ప్రాంతం చినీ తాలూకాలో సంబియా గ్రామంలో భాగం. 1853వ సంవత్సరంనుంచి షిప్కి కనుమవరకూ రెవిన్యూ సెటిల్‌మెంట్ పని జరుగుతూవుండేది, ఆ కనుమవరకూ భారత పాలనాధికారం విస్తరించి వుండేదని యీ టిబెటన్ లోకోక్తి నిబట్టి కూడా తెలుస్తోంది: "పిమలా (షిప్కి కనుమ) కు ఎగువప్రాంతము టిబెట్ రాజుకూ, దిగువ ప్రాంతం బషార్ రాజుకూ చెందినది," టిబెటన్ భాషలో సిమలా అంటే కనుమ అని అర్థం.

ఆ కనుమవరకు భారత పరిపాలన కొనసాగుతున్నదని ఋజువు చేయటానికి మరో సాక్ష్యాధారం కూడా వుంది. భారత ప్రభుత్వపు పబ్లిక్ వర్క్సుశాఖ, ప్రఖ్యాతినహింద్ హిందుస్తాన్-టిబెట్ రోడ్డును చాలాకాలం ఆ కనుమవరకు నిర్వహిస్తుండటమే ఆ కనుమవలకు ఆ ప్రాంతమంతా భారతదేశపు పాలనలోఉందన్నదన్న విషయాన్ని సూచిస్తున్నది. 1882-1095 మధ్య కాలంలో భారతదేశపు అధికారులు ఆ ప్రాంతాన్ని సర్వేచేశారు.

నిలాంగ్-జఛాంగ్, బారాహోటీ, సాంగ్చుమల్లా, లప్థల్లా ప్రాంతాలు భారత భూభాగంలోనివేనని. ఇవన్నీ గంగా అరగాణి ప్రాంతంలో సంప్రదాయసిద్ధ సరిహద్దుగా యేర్పడి సట్లేజ్-గంగా నదుల జన్మస్థానానికి దక్షిణంగా యివి వున్నాయి.

"కేదారక్షేత్రం" తెహ్రీగడ్వాల్ గడ్వాల్, అల్మోరా అని పిలువబడే భాగం-సట్లేజ్-గంగా నదుల జన్మస్థానంవరకు వ్యాపించివుండేదని స్కాందపురాణాన్నిబట్టి తెలుస్తుంది. గడ్వాల్‌లోని హిందూ రాజ్యాన్ని వర్ణిస్తూ క్రీ.శ. 7వ శతాబ్దంలో హ్యూన్‌సాంగ్ చెప్పిన మాటలనుబట్టి చూస్తే ప్రస్తుతం వున్న తెహ్రీగడ్వాల్, గడ్వాల్, అల్మోరా, యివన్నీ ఆ రాజ్యంలో భాగంగా వుండేవనీ, ఆ రాజ్యం గంగా-సట్లేజ్ నదుల జన్మస్థానం వరకు వ్యాపించి వుండేదనీ తెలుస్తుంది.

16వ శతాబ్దంలో గడ్వాల్ రాజ్యాన్ని గురించి వ్రాస్తూ ఫెర్బిష్ట అను చరిత్రకారుడు ఇలా చెప్పాడు: "జమున, గంగానదులు రెంటికీ జన్మస్థానాలు ఆ రాజ్యంలోనే వున్నాయి." ఆ రాజ్యం సట్లేజ్-గంగానదుల జన్మస్థానంవరకు వ్యాపించివున్నదని ఆ విధంగా ఆయన తెలుపుచేశాడు.

1815లో గంగా లోయలో పర్యటించినట్టి జేమ్స్ బెయిలీ ఫ్రాజర్ చెప్పిన విషయాలనుబట్టి కూడా ఈ విషయం బయటపడుతుంది.

సట్లేజ్-గంగానదుల జన్మస్థానం మీదనున్న తుంబంలో, బాతోలం దూర కనుమలు ఆ గడ్వాల్ రాజ్యానికి సరిహద్దులలో వుండేవని 1849లో ఆ ప్రాంతాన్ని దర్శించిన స్ట్రాచీ చెప్పాడు. బారాహోటీ, సాంగ్చుమల్లా, లప్థల, ఈ కనుమలకు దక్షిణంగా వున్నాయి.

నిలాంగ్-జఛాంగ్, బారాహోటీ, సాంగ్చుమల్లా, లప్థల్లా ప్రాంతాలలో నిరంతరం భారత దేశం పరిపాలన కొనసాగుతున్నదని భారతీయ రెవిన్యూరికార్డులు, జనాభాలెక్కలు చాలా వాటిని బట్టి రుజువు అవుతుంది.

తెహ్రీ గడ్వాల్ కు చెందిన ఘుర్కోట్ల్ పట్టీలో భాగంగా నిలాంగ్-జఛాంగ్, గడ్వాల్ జిల్లాలోని పర్గణాపైన్ ఖండ యండలి కుర్కుటి గ్రామంలో భాగంగా బారాహోటీవుండేవి. సంగ్చుమల్లా, లప్థల భూములు పశువులను మేపుకునేందుకు పచ్చికబీళ్ళు. మిలామ్ అన్న గ్రామంలో భాగంగావుండేవి. అల్మోరా జిల్లాలో పర్గణ జోహార్‌లో ఈమిలామ్ గ్రామం వుంది.

17,18 శతాబ్దాలలో నిలాంగ్, జఛాంగ్‌లలో బషర్ రాజ్యం భూసిస్తు, యితరపన్నులను వసూలు చేసింది. 1815లో బ్రిటిష్‌వారు తెహ్రీగడ్వాల్ జయించారు. ఈప్రాంతాలలో తెహ్రీ దర్బార్ భూసిస్తువసూలుచేస్తూనే ఉండేదని సూచించే 19వ శతాబ్దపు పత్రాలు చాలావున్నాయి.

1815నుంచి గడ్వాల్‌లో బ్రిటిష్‌వారుజరిపిన రెవిన్యూ సెటిల్మెంటులలో బారాహోటీ కూడా చేర్చబడింది. వారికి ఆరిపోర్టుకు జతపరచబడిన మ్యాపులలోను చూస్తే నదీ జన్మస్థానం సరిహద్దుగా వుండేదనీ, ఆనదీ జన్మస్థానానికి దక్షిణంగా భారత భూభాగంలో బారాహోటీ వుండేదని తెలుస్తుంది.

సంగ్చుమల్లా, లప్థల, ఈరెండూ భారతదేశంలో వుండేవనీ, 1815 నుంచి ఆల్మోరా జిల్లాలో జరుపబడిన రెవెన్యూ సెటిల్‌మెంట్లు వాటికి కూడా అనువర్తించేవనీ ఆ ఆల్మోరా జిల్లా గజిటీ రుజువు పరుస్తుంది.

కుమావూన్ మ్యాపు, 1850లో ప్రచురించబడిన బ్రిటిష్ గడ్వాల్ వంటి ఉత్తరప్రదేశ్ తాలూకా అధికార సంబంధమైన మ్యాపులు, గ్రేట్ ట్రిగ్నోమెట్రికల్ సర్వే ఆఫ్ ఇండియా చేత యాట్కిన్‌సన్స్ గజిటీర్ కొరకు తయారు చేయబడిన కమావూన్ మ్యాపు, వలుగ్స్‌డ్సు, చైనా మ్యాపులు, ముఖ్యంగా 1925లో ఘన్‌పాచో చేత ప్రచురించబడిన మ్యాఅట్లాస్ ఆఫ్ చైనాలోని మ్యాపులు యివన్నీగూడా సట్లేజ్-గంగానదుల జన్మస్థానమే సరిహద్దు అని స్పష్టంగా తెలుపుతాయి. నిలాంగ్-జఛాంగ్ ప్రాంతాన్ని 1815, 1867, 1936లో సర్వే చేశారు.

తన వాదనను బలపరుస్తూ భారతదేశం ఎన్నో సాక్ష్యాధారాలను చూపగా చైనా టిబెట్ దాదాపు మూడు తరాలక్రిందటనే చెప్పాలి, చూపినవి కూడా ఆధారం లేనివిగా వున్నాయి.

స్పిటీ ప్రాంతం తమదంటూనికి చైనాచూపిన ఒక పత్రం గురించి, టిబెట్ మతాధికారులు మత సంబంధమైన బాకీలను వసూలు చేయటానికి సంబంధించి ఉన్నది. మత సంబంధమైన బాకీలను వసూలు చేయటం రాజకీయమైన సార్వభౌమత్వాన్ని రుజువు చేయదు.

షిప్కి కనుమకు పశ్చిమంగా వున్న ప్రాంతం తనదని చైనా అన్నది. ఆప్రాంతంలోని పచ్చిక బయళ్ళను షిప్కి గ్రామస్థులు ఉపయోగించుకుండేవారని చైనా వాదించింది. పశువులను మేపుకోటానికిగల హక్కు రాజకీయ అధికారాన్ని రుజువుచేయదు.

నిలాంగ్-జఛాంగ్ తమదని రుజువుచేయటానికి చూపిన రెండు పత్రాలలో ఒకదానిలో ఆప్రాంతానికి సంబంధించని పేర్లున్నాయి. టిబెట్‌లో వ్యాపారం చేసుకునే హక్కు టిబెట్ అధికారులకు గ్రామస్థులు చెల్లించిన వ్యాపారపు బాకీల పట్టిక రెండవదానిలో వుంది.

సర్జేఅనే వ్యాపారస్తుడు టిబెట్‌లో వ్యాపారాన్ని ప్రారంభించటానికై బారాహోటీ నర్మించాడు కాబట్టి ఆబారాహోటీ ప్రాంతం తనకు రావాలని చైనా వాదించింది. భారతీయ అధికారులు టిబెట్‌లోని వ్యాపార ప్రాంతాలను దర్శిస్తుంటారు. కాబట్టి, ఈవాదన ప్రకారం, పశ్చిమ టిబెట్ భారతదేశాన్ని చెందాలని చెప్పవచ్చుగదా!

కథానిక:

వాళ్లు ముగ్గురూ!..... ఆవిడొక్కతే!.....

శ్రీ ప్రసూనలిక

వాళ్ళ ముగ్గుర్ని గురించి తెలుసుకుంటికి ఒక్క- కథే కాదు చాలా పెద్ద నవలే తయారవుతుంది. ఆ పని చేయటానికి సాహసించడం సాహసమౌతుందేమోనని భయపడి విరమించుకుంటున్నా ప్రస్తుతానికి.

యిల్లాంటి వ్యక్తుల్ని గురించి చెప్పడం ఎంత కష్టమో చెప్పకుండవుండమూ అంతేకష్టం!

వాళ్ళ ముగ్గుర్లో వీరో అతను సత్యమూర్తి. రెండో అతను సుందర రామయ్య. యిక, మూడో అతను శివకామయ్య.

వాళ్లు చాలా మందికి వీళ్ళకి ఎదురుబడాలంటే చచ్చేటంత భయము. సాధ్యమయినంతవరకూ తప్పుకు తిరగడానికే చూస్తూంటారు. యిహ ఎవరైనా ఖర్మం చాలక ఎదురుబడ్డారో వాళ్ళను పట్టుకుని పదల్రు పిల్లెవ్వరూ! కనబడనే కలవగానే నమస్కార బాణమోటివిసిరి "మీకు సలీం గారెక్కడన్నా కనడ్డారండీ?.... యిందాకడ్నించీ వారికోసము కాళ్ళరిగేలా తిరుగుతున్నా. వస్తామరి!" అనో, "యీ మధ్యనీ పనుల్తో సతమతమవుతూన్నానండీ! వెసులుబాటేమి లేకుండా వుంది బొత్తిగా మళ్ళీ కలుస్తా!" అనో యిలాంటి వేసాకులుచెప్పి పక్కకు తప్పుకుని, వెనక్కి తిరిగి వో నవ్వు నవ్వి "హమ్మ! యివాళ్ళికెట్లాగో బతికి బయటపడ్డామురా! దేవుడా!" అని నిపుతడివి చూసుకుని మరీ వెళ్తూంటారు.

ఇక:

బి. రా. స ప్రధాన కార్యదర్శి మరణం దగ్గర్నించీ కూలి వాడి చిన్న పిల్ల చావుతో, కలిసొచ్చిన డబ్బువరకూ, వోడిపోయిన పంచాయితీ మెంబరుగారి సంతాప సభా కామందులవారి అధికాహారోత్పత్తి నాయుడుగారికి పుగాకు వ్యాపారంలో నష్టం వచ్చిన తీరూ, చౌదరిగారి ఆరోసారి స్కూల్ ఫైనల్ ఫేలైనకుర్రాడికి పాతికవేలు కట్నంవచ్చిన వైనంవరకూ వారి అధికారిక చర్చనీయాంశాలే!.... చదూసాంబెలు పెద్దగా నోచుకోలేదు పిల్ని వరించేందుకి!

పిల్లు ముగ్గురూ వోకోవకే చెందిన వారవడం చాతన్నేహం కలిసుంటుందనుకున్నారు చాలా మంది.

మొదట్లో యీ కథ చెప్పేవారికి చెప్పేద్దనుకున్నా. కానీ యీ మజ్నూనీ వో సంగతి జరగడంతో కథ అడ్డం తిరిగింది! యిక చెప్పక తప్పతే! "ఉహు" మాట్రంకొట్టొద్దు. మరి అనుజ్ఞాళ్!... వినండి! పరిచయము చేస్తా ముగ్గుర్నీ!...

జాన్ సుబ్రహ్మణ్యమూర్తి

లోకంలో యిక నూకలు చోచుకోని అభాగ్యుల పాలిటికల్ప తరువుడా సత్యమూర్తి. ఆస్పత్రికి వెనకాతలే చిరు పొంతంగా నిర్మించిన "శవకర్మాగారానికి, రోజుకింతమందని లెక్క- ప్రకారము పంపడానికి శ్రీవారు నిశ్చయించుకున్నారుగామాల్ను! అంత మందీ పరసగా క్రమం తప్పడమనే నేరాన్ని చెయ్యకండా పెస్తూంటారు. పిరి ఆస్పత్రి జీవిత యాత్రకు అంతిమమంజిలి! అందు. కనే పిరి ఆస్పత్రి కాంపౌండు సహారాఎడారిలా బ్యూజీగా వుంటుంది. కానీ ఆ ఒచ్చిన కొద్ది మంది వారి బోడ్డు హోదాను కాపాడుతారు నగాగట్రా అమ్మి వారడిగినంతా యిచ్చుకుని, ఆయనగారి భార్య "సూర్యకాంతం" సినీమా బ్రాండు గద్దరియిల్లా లవటం మూలానివేగలేక పారిపోయొచ్చి యీ "ఆక్రమం" స్వీకరించాడ నిన్నీ, యితః పూర్వం ఈయన గారుకూడా "ఆవిడగారి ఆయనగానే చెలామణీ అవుతూ వచ్చాడనిన్నీ, యిప్పుడు తీరాచేతికొచ్చిన అంత పెద్ద విరుదాన్నీ చేజేతులా వొదులుకోంలే అడిగేదిక్కుండదే మో అని భయపడి ఆడవిగార్ని చేతులుచుట్టుకుని మరీ బ్రతిమిలాడాట్ట! ఈన మొరవింటేనా? అనలీయన బాధకంటేనా? ఎక్కడిదీ!? అయినాసరే! ఆ "ప్రేమమయి" నీ "ఆరాధ్యదైవా" న్నీ విడిచిపెట్టి వుండలేక, తన 'వారి'నే సర్వదా తలుచుకుంటూ, ఆవిడ చీరలు కొన్నీ, గాజులూ, రవికెలూ, తెచ్చేసుకుని చేనేదిలేక బాధతో క్రుంగుతూ, మళ్ళీ పెట్టెలో పటాన్ని మార్చుకుని పొంగుతూ వియోగాన్ని దిగమింగుతూ కాలక్షేపం చేస్తున్నారు. పొయిమించి గిన్నెను దింపుతూన్న ప్పుడల్లా ఆవిడదీపెట్లు తగిలినట్లు కెలుచుకుర్రు మనగానే అష్టరష్టాల్లో 'రెండోది' ప్రసాదించి నందుకు విధినవాలిగానీ ఆవిడగారి మంచిదనం నుప్పిదం ఎంతచేస్తేనుట్టుకు ఎవరి కొస్తాయి కనకా?! అని అనుకునేవాడు స్వగతంలో.

"మీ పిల్లలు అల్లరిచేస్తార్లండీ!" అని నాన్నగారోనాకడిగారు మాట వరసని. "యేమౌనండీ! మా 'వారు' ఎదురుగా వున్నంతసేపూ అల్లరిఆగంగాంటివేం చెయ్యకండా గప్ చిప్‌గా వుంటారు. కానీ ఆవిడ కనుమరుగయ్యారో ఇంతా అంతా కాదు వాళ్ళ అల్లరి అనీ! కొట్టి పెక్కి నానాయాగాలుచేస్తారు. దీపుతో కుస్తీ పడతారు. వాళ్ళు చెయ్యలేని పనంటూ లేకుండాదు ఆ కాస్సేపూ చెప్తే అర్థంకాదు కొడి పేడిస్తే చెవులో పెకతారు. అప్పుడూ మళ్ళీ వస్తుపెత్తుకోలేక చావు నువ్వే!" అన్నారు.

"మా 'వారి'కి మంచముంటే చాలునండీ! మాకు లేకపోయినా పర్వాలేదు! యేదో రకంగా కాలం వెళ్ళిపోకమానదు!"

"మా 'వారి'కి కాడ చాలా రోజులయిందండీ! తీసుకరా వాలంటే యీ వూళ్ళో వెదవది! యిల్లే కొరకవాయిరి. యేంచేస్తాం కనకా వాళ్ళకు ఆచారాలూ అవీవూ కల్లు కాయలుకాసిపోతున్నాయ్ స్మండీ!" దీనవదనంతో బాధగా డాక్టరుగారు నాతో ఒక్కోసారి చెప్తూవున్నపుడు నిజంగా నాకు వారి పరిస్థితిచూసి ఎంతో జాలిపేసేది. ఇతేనుటుంబం మనం ఆర్చేవాళ్ళమా? తీర్చేవాళ్ళమా?

(4వ పేజీ చూడుడు)

శ్రీ బెల్లంకొండ లక్ష్మణసూరి

సెంట్రల్ రైల్వే

సికింద్రాబాద్ కాజీపేట ప్యాచ్‌డబ్లింగ్

టెండర్ నోటీస్

(I) ఘట్‌కేశ్వర్ - బీబీనగర్
(II) భువనగిరి - వంగపల్లి
(III) పెండ్యాల - కాజీపేట

2" గేజ్‌స్టోన్ బ్యాలెస్టును రైల్వే కట్టపైన రైల్వే లైనువెంటనప్పుయిచేసి కుప్పవేయుట మరియు కటింగ్

ప్రతి టెండర్ ఖరీదు రు. 2/-

పైన పేర్కొనబడిన పనికి టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డబ్లింగ్) సికింద్రాబాద్ కార్యాలయంనుండి 6-6-1963 మధ్యాహ్నం 13-00 గం. వరకు పొందవచ్చును. టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డబ్లింగ్) సికింద్రాబాద్ కార్యాలయమునకు 7-6-1963 మధ్యాహ్నం 13-00 గం. లోపు అందునట్లు పంపవలెను.

సేవింగ్స్ బ్యాంక్ ఖాతా మొదలుపెట్టండి

నేషనల్ అండ్ గ్రిండ్లేస్

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్‌లో సేవింగ్స్ బ్యాంక్ ఖాతా ప్రారంభించడం అతి తేలిక. ఇందుకు అయిదే అయిదు రూపాయలు చాలు. దీనికి సాలీనా నూటికి 3 రూపాయలు వడ్డీ లభిస్తుంది.

నేడే మీకు సమీపంలోగల స్థానిక బ్రాంచికి వెళ్ళి పూర్తి వివరాలు తెలుసుకోండి. మీ బ్యాంకింగ్ సమస్యలు ఎలాంటివి అయినా సమర్థవంతంగా, సాదరంగా మీ సమస్యలు పరిష్కరించేవారు మీకు స్వాగతమిస్తారు.

1863 1963

ఇండియాలో బ్యాంకింగ్ వ్యాపారంలో నిండిన 100 సంవత్సరాలు

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్ లిమిటెడ్

యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇన్‌కార్పొరేట్ చేయబడింది • మెంబర్ల బాధ్యత పరిమితం

హైదరాబాద్‌లో బ్రాంచి: అబిడ్ రోడ్

NGB-59 TEL

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

2-6-1963 ఆదివారము నుంచి 8-6-1963 శనివారము వరకు

గ్రహగతి: మీనములో గురుడు- మేషములో 6 వరకు బుధుడు 7 వరకు శుక్రుడు-వృషభములో రవి-6 నుంచి బుధుడు 7 నుంచి శుక్రుడు మిథునములో రాహువు-- సింహములో శని- కుజుడు- ధనుస్సులో కేతువు-మకరములో శని - మీనములో గురుడు- కన్యా, తులా, వృశ్చిక ధనుస్సులలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని-భరణి-కృత్తిక 1 పాదము

ఈవారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వములో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. కాని వైరము, వైకల్యము, కలహము, భీతి, దుఃఖము సంప్రాప్తమవుతవి. 6 వరకు నిర్బంధపరిస్థితి 6 నుంచి లాభము 7 వరకు ఆరోగ్యము 7నుంచి అదృష్టము. 2,3,4,5 తేదీలు మంచివి. అశ్విని- స్వప్రజ్ఞా కార్యాలోచనము. 2 ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్తు ప్రాప్తి, 6 బంధుదర్శనము మృదుమధుర పదార్థ భక్షణము. భరణి- అకారణ శత్రుత్వము- 2 బంధుదర్శనము ధన వ్యవహారములో ఆలోచన. ఇష్టమిత్రగోష్ఠి ఘనకార్యప్రయత్నము. 7 ఇష్టమిత్ర గోష్ఠి ప్రియ వస్త్ర ధారణ. కృత్తిక-కించిద్ధనలాభము. 2 బంధుదర్శనము ధనవిషయమై ప్రయత్నము. 8 ఇష్టమిత్రగోష్ఠి అన్యసహాయాపేక్ష. 7 బంధుదర్శనము నాటకములు సినిమాలు చూచుట,

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈవారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. కాని శత్రు భీతి, స్థానచలనము, కలహము, హాని, కుటుంబ అరిష్టము సంప్రాప్తమవుతవి. 6 వరకు అనారోగ్యము 6నుంచి నిర్బంధ పరిస్థితి 7 వరకు దౌర్వాస్యము 7 నుంచి ఆరోగ్యము, 2, 8 తేదీలు తప్ప తక్కిన అన్ని రోజులూ మంచివే. రోహిణి- ప్రాణమిత్ర వైషమ్యము, 8 బంధుదర్శనము ధన లాభము. ఇష్టమిత్ర గోష్ఠి సాహస కార్యాచరణము. 8 ఇష్టమిత్రగోష్ఠి చిత్ర వస్త్ర ధారణ. మృగశిర-క్రయవిక్రయ మూలక ధన లాభము. 3 బంధుదర్శనము ధన లాభము. 4 ఇష్టమిత్ర గోష్ఠి స్వకార్యానుకూల్యము 8 బంధుదర్శనము ధనలాభము.

మిథునం:

మృగశిర 3,4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈవారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైనకాలము. ఆరోగ్యము మేలుగా ఉంటుంది; సుఖాన యోగక్షేమములు మేలుగా ఉటవి కాని విదువని వ్యయము, దుఃఖము, ధననాశము, ద్విగుణీకృత భీతి సంప్రాప్తమవుతవి. 6 వరకు ఇనుమడించిన సంతోషము 6 నుంచి అనారోగ్యము 7 వరకు సంతోషము 7 నుంచి ఐశ్వర్యము. 6,7,8 తేదీలు మంచివి. అర్ధ-రాజకీయ వ్యవహార జయము. 4 బంధుదర్శనము అధిక ధన వ్యయము. పునర్వసు-రాజకీయ వ్యవహార జయము. 5 ఇష్ట మిత్రగోష్ఠి కలసివచ్చిన పని చెడుట.

కర్కాటకం:

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము లాభముతో ప్రారంభించి ధన ప్రాప్తితో అంతమవుతుంది. సంతోషప్రదమైనకాలము. ఆరోగ్యము మేలుగా ఉంటుంది; సుఖాన యోగక్షేమములు మేలుగా ఉటవి కాని విదువని వ్యయము, హాని, దండుగలు సంప్రాప్తమవుతవి. 6 వరకు శత్రునాశము 6నుంచి ఇనుమడించిన సంతోషము 7 వరకు అవమానము 7 నుంచి ముప్పిరిగొన్న సంతోషము. 2, 8 తేదీలు మంచివి. పుష్యమి- యత్నికృత కార్యసాధనము, 5 బంధుదర్శనము శరీర శ్రమ. ఆశ్లేష- స్వాధికారాభివృద్ధి. 6 ఇష్టమిత్రగోష్ఠి ఇతరుల వలన శ్రమ,

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారము వ్యయముతో ప్రారంభమైనప్పటికీ లాభముతో అంతమవుతుంది. జయప్రదమైనకాలము లాభము ఎడతెగకుండా ఉంటుంది. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని క్లేశము, హాని ఖేదము సంప్రాప్తమవుతవి. 6 వరకు విఘ్నములు 7 నుంచి శత్రు నాశము 7 వరకు స్త్రీ లాభము 7నుంచి అవమానము. 3, 4, 5 తేదీలు మంచివి. మఘ-ప్రయత్నముతో కార్య సాధనము 2 ఇష్టమిత్ర గోష్ఠి ధన వ్యయము. 6 బంధుదర్శనము పీటికి సంబంధించిన వస్తులాభము. పుబ్బ- ఆకస్మిక ధన వ్యయము. 2 బంధుదర్శనము ధన నిక్కచ్చి, ఇష్టమిత్ర గోష్ఠి కార్యవైకల్యము, 7 ఇష్టమిత్రి గోష్ఠి శయ్యాభోగము. ఉత్తర- విచిత్ర వస్తులాభము 2 బంధుదర్శనము రాజవార్తా ప్రసంగములు. 8 ఇష్టమిత్రి గోష్ఠి తొందర పనులు 7 బంధుదర్శనము జ్యోతిష విద్యా ప్రసంగము.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు. హస్త, చిత్త, 1,2 పాదములు.

ఈవారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. కాని దరిద్రదశ, పీడ, విరోధము, హాని, సంతాపము సంప్రాప్తమవుతవి. 6 వరకు సంతోషము 6 నుంచి విఘ్నములు 7 వరకు భీతి 7 నుంచి స్త్రీ లాభము. 6, 7 తేదీలు మంచివి. హస్త- యత్నీకృత కార్యాలభ్యము. 3 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ. ఇష్టమిత్ర గోష్ఠి కార్యాటనకము. 6 ఇష్టమిత్రగోష్ఠి కేళీలోలత్వము చిత్త- ధనవిషయమై ప్రయత్నము. 3 బంధుదర్శనము దూరవార్తా శ్రవణము. 4 ఇష్టమిత్రి గోష్ఠి శుచియైన వస్త్ర ధారణ. 8 బంధుదర్శనము మతిమరపు.

తుల:

చిత్త 3,4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. కార్యములు జయప్రదముగా నెరవేరుతవి. కాని సంతాపము, ఇనుమడించిన అనారోగ్యము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 6 వరకు వ్యసనము 6 నుంచి సంతోషము 7 వలకు క్లేశము 7 నుంచి భీతి. 8వ తేదీ మంచిది. స్వాతి-నూతన వ్యాపార ప్రయత్నము. 4 బంధుదర్శనము అమితాహార భక్షణము, విశాఖ- యత్న కార్యదీక్ష. 5 ఇష్టమిత్రి గోష్ఠి బద్ధకము.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము. అనూరాధ, జ్యేష్ఠ

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సంపద ఇనుమడించియుంటుంది. కాని అనారోగ్యము, ధననాశము, పొరబాటు, క్లేశము సంప్రాప్తమవుతవి. 6 వరకు ఆభరణప్రాప్తి 6 నుంచి వ్యసనము. అనూరాధ-మిత్రజనసహాయము 5 బంధుదర్శనము భోజనమువల్ల నీరసము. జ్యేష్ఠ-నూతనకార్యనిర్మాణము 6 ఇష్టమిత్రగోష్ఠి విచిత్ర వస్తు సందర్శనము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ. ఉత్తరాషాఢ 1పాదము,

ఈవారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. శత్రువులు నశించిపోతారు. కాని హాని ద్విగుణీకృతవ్యయము, ద్విగుణీకృత భీతి సంప్రాప్తమవుతవి. 6 వరకు దరిద్రదశ 6 నుంచి ఆభరణ ప్రాప్తి 7 వరకు సుఖము 7 నుంచి క్లేశము. 2 వ తేదీ మంచిది, మూల-మిత్రజన సల్లాపము. 2 ఇష్టమిత్రిగోష్ఠి శౌర్యము. 6బంధుదర్శనము సత్కథాశ్రవణము. పూర్వాషాఢ-వంచకులైన మిత్రుల వల్ల మోసము. 2 బంధుదర్శనము ధన ప్రాప్తి. ఇష్టమిత్రిగోష్ఠి వితవార్తలను వినుట, 7 ఇష్టమిత్రిగోష్ఠి నిర్మల మనస్సు ఉత్తరాషాఢ-ఆత్మబంధు వైషమ్యము. 2 బంధుదర్శనము ధన లబ్ధి 8 ఇష్టమిత్ర గోష్ఠి కామచిత్త. 7 బంధుదర్శనము నాట్య దర్శనము.

మకరం.

ఉత్తరాషాఢ 2. 3, 4 పాదములు. శ్రవణం. ధనిష్ఠ 1, 2 పాదములు

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది, సుఖప్రదమైన కాలము. కాని ఇనుమడించిన ఆపద, చిత్తచాంచల్యము క్లేశము, భీతి సంప్రాప్తమవుతవి. 6 వరకు ఇనుమడించిన శుభము 6 నుంచి దరిద్రదశ 7 వరకు శుభము 7 నుంచి ఇనుమడించిన సుఖము. 3,4,5 తేదీలు మంచివి. శ్రవణం-రాజకీయ వ్యవహారభీతి. 3 బంధుదర్శనము ధనలాభము. ఇష్టమిత్ర గోష్ఠి మనఃకాఠిన్యము. 8 ఇష్టమిత్ర గోష్ఠి కేళీ విలాసము. ధనిష్ఠ-రాజకీయ వ్యవహారాటంకము. 3 బంధుదర్శనము ధన లాభము. 4 ఇష్టమిత్రిగోష్ఠి ఉత్సాహము. 8 బంధుదర్శనము అన్యస్థల నివాసము.

కుంభం:

ధనిష్ఠ 3,4 పాదములు, శతభిషం పూర్వాభాద్ర 1,2,3 పాదములు

ఈవారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని కలహము, హాని, శోకుల చూపులో చుల కనయగుట, శోకము సంప్రాప్తమవుతవి. 6 వరకు వ్యయము 6 నుంచి శుభము 7 వరకు ఇనుమడించిన సౌఖ్యము 7 నుంచి ఇనుమడించిన శుభము. 6, 7 తేదీలు మంచివి. శతభిషం-మిత్ర జనవశ కార్యానుకూల్యము. 4బంధుదర్శనము అప్రియ వార్తాశ్రవణము. పూర్వాభాద్ర-ఆకస్మిక రాజసన్మానము. 5 ఇష్టమిత్రి గోష్ఠి మనోవైకల్యము.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదము. ఉత్తరాభాద్ర, రేవతి.

ఈవారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. లాభము ఇనుమడించియుంటుంది. కాని తిప్పట, కలహము సంప్రాప్తమవుతవి. 6 వరకు త్రిగుణీకృత లాభము 6 నుంచి వ్యయము 7 వరకు అనృష్టము 7 నుంచి సౌఖ్యము. 2, 8 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర- వ్యాపారాని ఉద్యోగ మూలక ధన లాభము. 5 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ. రేవతి-సంగీత సాహిత్య సరససల్లాపములయందు ఆసక్తి. 6 ఇష్టమిత్రిగోష్ఠి చపలత్వము.

బాల విహార్

"సోమరులకు"

తమ్ముళ్ళూ, చెల్లాయిలూ!

సోమరిపోను, అన్నమాటమనలో అందరూ వినేవుంటారు. మనలో సరికొందరు అప్పుడప్పుడు యీ మాట అని పించుకొంటూనే వుంటారు. "సోమరిపోతు" కాస్త గట్టిమాట అయితే, దాన్ని తేలికలో చెప్పుకోవాలంటే "బద్ధకస్తుడు" అనుకోవచ్చు ఒకరకంగా.

"సోమరిపోతుల్లాగా వీధుల్లో తిరక్కపోతే, కాస్త పుస్తకంపట్టుకోరా" అని అమ్మా, నాన్నా కేక లేస్తూనే వుంటారు. "ఆ! కొత్త ఏమున్నదిలే, అన్నట్లు మనలో కొందరు ఎప్పటిలాగానే తిరుగుతూ వుంటారు.

కొందరు పొద్దున్నే నిద్రలేచిన క్షణంనుంచీ, మళ్ళీ నిద్రపోయే వరకు సోమరిపోతుల్లాగానే వుంటారు. అసలు నిద్రలేచే సమయంలోనే కొందరిలో అసోమరితనం కనుపిస్తుంది. ఆ మోమ్మ, అక్కయ్యో వచ్చి నిద్రలేపుతున్నా ఎంతసేపటికీ లేవరు. ఎలాగో, చివరకు ఎనిమిది గంటలో, తొమ్మిది గంటలో అయిన తరువాత మెల్లిగా ముసుగుదీసి వస్తుంటారు. దేనివి కాలమైతే రాత్రి గంటలు తక్కువ కాబట్టి నిద్రచాలదనో, చలికాలమైతే చలిగేయడం లేదనో సాకు చెప్పుకోవచ్చు కదూ!

నిద్రలేచిన తరువాత, మొదటం కడుక్కోవటానికి కొందరికి బద్ధకం స్నానం చేయటానికి, భోజనం చేయటానికి, స్కూలుకు వెళ్ళటానికి- అన్నింటికీ బద్ధకమే మరి.

"అసలు యీసోమరితనం-అదే, బద్ధకం-ఎందువలన వస్తుంది" అన్న సందేహం తమ్ముళ్ళలోను, చెల్లాయిలలోను కలుగవచ్చు. అసలు ప్రకృతిలోనే యీవిచిత్రం వుందని మనవాళ్ళు కొందరు చెప్పారు. అంటే పిల్లలకైనా, పెద్దవాళ్ళకైనావుండే సహజమైన బలహీనతలలో ఇదికూడా ఒకటి. కాని యీ బలహీనత అందరిలోనూ కనుపించదు. ఎప్పటిపని అప్పటికప్పుడే పూర్తిచేసి, ఇంట్లోను, స్కూల్లోను "శహభాష్" అనిపించుకొనేవారు కూడా మనలో లేకపోలేదు.

ఎవరిబాధ్యత వారు సక్రమంగా గుర్తించకపోతే కూడా, యీ సోమరితనం ఏర్పడుతుంది. మన భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరునికీ కొన్నివాక్కులు- మరికొన్ని విధులు వున్నాయని, చిన్న తరగతుల్లోనే చదువుకుంటున్నాం. ఆవిధులనే బాధ్యతలని చెప్పుకొంటాం. ఎవరిబాధ్యత వారు గుర్తించకపోతే ప్రమాదం.

మరొకకారణం కూడా వున్నది యీ సోమరితనానికి. మనమీద పెత్తనం చెలాయించే వ్యక్తి కొంచెం చనువిచ్చినా యీబద్ధకం ఏర్పడుతుంది. ఉదాహరణకు చూడండి: నిద్ర ఆలస్యంగా లేచే వారిని, వరుసగా ఒకటి, రెండు రోజులు వాళ్ళింట్లో పెద్దవాళ్లు బాగా కోప్పడితే, మూడో రోజు నుంచి అదేఅబ్బాయి సక్రమంగా నిద్రలేస్తాడు.

స్కూల్లోకూడాఅంతే. మేష్టరు "హోంవర్కు" ఇస్తాడు. అమరు సటి రోజున "హోంవర్కు" చేయకపోతే టీచరు కోప్పడుతాడన్న భయంవుంటే, తప్పకుండా ఆపని పూర్తిచేసికొనే క్లాసుకు వెళ్ళటం జరుగుతుంది.

ఈ సోమరితనంవలన, ప్రధానముగా ఇప్పుడు చేయవలసిన పనులను మరికొంత సేపటికో, లేక మరో రోజుకో వాయిదావేయటం జరుగుతుంది. అనుకొన్న ప్రకారం వాటిని చేయకపోవటమే సోమరితనానికి గుర్తు. దీనివలన మనకు ఎన్నో నష్టాలు కలుగుతుంటాయి. అనుకొన్న కార్యక్రమం జరక్కపోతే నష్టమేగా మరి?

ఒక చిన్న సంగతి చూడండి, అనుకొన్న కార్యక్రమం ప్రకారం యథావిధిగా పనులు జరగటం ఎంత అవసరమంటే—

ప్రతిరోజూ తెల్లవారుఝామునే సూర్యుడు తూర్పు దిక్కున ఉదయిస్తాడు. ఆ సూర్యభగవానుడుకూడా సోమరిగా తయారయి, ఒకరోజు మనకు కనుపించటం మానేశాడనుకోండి, ఆ రోజంతా చీకటే. మనం పనిచేయాలన్నా సాగదు. ఎక్కడికీ వెళ్ళాలన్నా వీలుపడదు.

రైతు పంటలు పండిస్తాడు. ప్రతిపంటా పంటలు పండుతుంటాయి. మనలాగే రైతుకూడా సోమరిపోతయిపోతే, అతనికే కాక, మనకు కూడా ఎంతోనష్టం. అతడే పండించకపోతే మనకు బియ్యం ఎలావస్తాయి? బియ్యం రాకపోతే మనకు భోజనం ఎలా లభిస్తుంది?

మీనాన్నగారు చూడండి, తమ పని ఎలా శ్రద్ధగా చేస్తారో? రోజూ తెముకల్లా ఆఫీసుకో, లేక, మరో పనికోసం వెళ్ళి సాయంత్రం అయ్యేసరికల్లా తిరిగివస్తారు. నాన్న కూడా అలా ఉద్యోగంచేసి సంపాదిస్తేనే మనందరికీ మంచి బట్టలు, పుస్తకాలు, చక్కెరబిళ్లలు వస్తాయి.

మరినాన్నగారు కూడా మనలో కొందరిమల్లే ఆఫీసుకు పోవటం కూడా "వాయిదాలు" వేస్తే, నెలయ్యేసరికి జీతమూ రాదు. మనకు చక్కెరబిళ్లలూ దొరకవు.

ఇంకెవరో ఎందుకు?--మన అమ్మ కూడా అంతే. మనందరి కంటే ముందుగానే చిద్ర లేచి, ఇంటి పనులు చేసి మెల్లిగా వంటా అదీవండి. మనం-స్కూళ్ళకు నాన్నగారు ఆఫీసుకువెళ్ళే సమయం అయేసరికి భోజనం పెడుతుంది. అమ్మే కనుక అలాశ్రద్ధతో తన పనిచేయక బద్ధకిస్తే, మనం ఏమయి పోతాం?

అందుకే ఎవరిపని వాళ్ళుచేసి కోవటం అవసరం. మీపని కూడా మీరు సక్రమంగా చేయాలి. లేని పక్షంలో మామూలుగా మరొకరు నష్టపడే ప్రమాదంవుంది. మరొకరు చేయని పనికి మీరు ఎలా బాధపడతారు? వారూ అంతే. మన పనిని మనం పొరపాట్లు రాకుండా పైనును చేసుకోడమే పెద్ద అంశంలో చెప్పాలంటే బాధ్యతానిర్వహణ. చిన్నప్పుడు దైనందిన కార్యక్రమాల్లో అది అలవాటు చేసుకొంటేనే ముముందు జీవితంలో ఎంతో విజయులమవుతాం, మనలాంటి బాధ్యత తెలిసినబాల్లు ఎక్కువ మంది తయారైతేనే దేశంకూడా బాగుపడుతుంది, గురజాడ అప్పారావుగారు చెప్పినట్లు దేశమంటే ఎవరూ? మనమేగా!

--అన్నయ్య

శోణగిరివాస రమణా!

శ్రీమతి సూరి నాగమ్మ

ఎన్నో విధములఁ బత్రిక
వన్నా తత్త్వార్థబోధ అనవరతము, నీ
విన్నది తృప్తిలో మఱచెద
కన్నా యేగతిని దెలివి గాంతునో
రమణా॥

దరికి జేర్చి నీవు తగురీతి బోధింప
ఉన్నతవ్యక్తి మెఱుగుగకుందు నెల్ల
అరఁటి పండు తొలిచి నడియఁ జేతికి
దిగుగతిని పెట్టెగము రమణ॥

సుజనము సత్సాంగత్యము
నిజసుఖములందు రోర్చ నీభజనం
బుక్
సవళకారులుగాఁ గొనినన్
నవమను మంత్రార్థతలన కను వగు
రమణా॥

ఇచ్చెదె యాసనాకారుల
వచ్చెదె వ్యాధ్యీధులు దుఃఖరికి వగఁ
గన్
విచ్చి కమఁగొనుచు దరికిన్
వచ్చెదవే? జాగు సేయ వాదుదు
రమణా॥

ఉన్నయనుగ్రహం మున్నది,
నిన్నేటికి వేఱు సేయు, నీకేఁదగు, నా
క న్నుందదు, మనమ చదు
కున్నా, నే కరణంబు నీదు గావుము
రమణా॥

నిన్నుఁ దలఁచిన మాత్రిన్
గన్నుల నానంద బాష్ప కణములో
జాలున్
వెన్నవలెఁ గరఁగు హృదయము
సన్నుతుల లిఖింప గలము సాఁగదు
రమణా॥

సకల వేదాంత విధుల సంచరించు
నట్టి మహనీయమూర్తి నిన్నంటలేక
అలసితిని మానసంబు నం: గలఁగెఁ
బిత్త
మరుట దరిఁ జేర రా. వేమ నదు
రమణ॥

తావియలలలోనఁ దలిరులు పొలు
పొందు
మోనమందె యాత్మ మసలుచుండుఁ
గాన మౌనినియతిఁ గనుఁ డాత్మనని
ఫల్క
నకట మనసు నిలువ దయ్య రమణ॥

ఆనందరూపు నిన్నున్
ధ్యాని వ హృదబ్జ మెల్లఁ దన్మయ
మి కన్

నాథాత్వ మేల? విద్యున
[illegible] రూపు పొంగుచు
రమణా॥

[illegible]
పొడుచుగు [illegible]
అణుమాత్రాన్ [illegible]
[illegible] రమణ॥

ధ్యానానంద సుధారసా
పానం బొనరించు [illegible] భవన [illegible]
గ
నగ వస్త్రపు నీరతిఁ
బూని తదానంద మొనరు బ్రోచెడు
రమణా॥

అత్మ నిత్యమైన దనియు స్వాభావిక
మై చెలఁ గుచుండు, నట్టి దాని
[illegible] సులభ మగు [illegible]
వడ్డాని
[illegible] రమణ॥

స్ఫురియించఁ జేయఁ [illegible]
జరియించెదు [illegible]
మా
బరుణా చలజాసా! నన్
గరుణింపవె, దీనబాంధవ, గరుణా, రమణా

హృదయాంతర మందిరమున
పదిలంబుగఁ గూరుచుండి పలుకవలెనా
యెవ నీరుగ దెలి [illegible]
గదలవుగద! మేలుమేలు [illegible]
రమణా॥

[illegible]
పదముల [illegible] గుర్తుపట్టిన,
యిరి [illegible]
యెద! గుదురుపడఁ [illegible]
పదనే యన [illegible]
రమణా॥

తెలుపాటు [illegible]
దొరతనమా, [illegible] దోసము
లున్నన్
[illegible] వచ్చి వరుసన్
బరికి [illegible] భాగ్యము
రమణా॥

[ఇంకా ఉంది]

వాళ్లు ముగ్గురు!.... ... ఆవిడొక్కతీ!

[3 వ పేజీ తరువాయి]

సానుభూతి చూపడం తప్ప విడిచి రెండేళ్ళనుంచీ యిద్దరేమాట వింటూన్న నేను యిక ఆమెరాదు వీరితో అని నిశ్చయించుకున్నా. పాపం! ఎలా నేత్రోజుల్లో ఆవిడ గారు లావోతున్నదని యిప్పటికీ అంటూనే వొంటరిగావుంటూ సంతోషంలాంటి సత్యప్రేమ కొనితెచ్చి పెట్టుకుని, యింతకంటే దారిలేదు మూల్గా కనబడక, కనబడ్డా దొరకక్క వ్యవహరిస్తున్నారు డా॥ సత్యమూర్తి.

ఆవిడగారి దగ్గర్నించీ పుత్తరం వచ్చిన రోజు నిజంగా డాక్టరుగారి కుటుంబి పనులకు పండుగ్గా! మనసుకు నిండుగా!! ఆ రోజున వైద్యానికొచ్చిన రోగులకు తొందర్లో ప్యాస్‌పోర్టు అందదన్న మాటే! (ఎంతో 'రికమండేషన్' నుంచే తప్ప) ప్రతి స్త్రీలోనూ 'ఆనిడ' గారిక్కన్పిస్తుంది. ఎవ్వరు తనను మాట్లాడలేదనుకుంటేమాత్రం వాళ్ళని వోసారి ఎగాదిగాచూసి తీర్తారు! ఆయన పూర్వజన్మ ఖర్మవశాత్తూ శివకామయ్యా, సుందరరామయ్యా మిత్రులయ్యారుగానీ పాపం! వాస్తవంలో ఆయనకి మగాళ్లతో మాట్లాడ్డం తెలీనూ తెలియదు! చాతాకాదు ఆడాళ్ళూ, వంటకాలూ, కుట్లూ, పాటలూ. పూజలూ, అలంకారాలూ యివ్వీ వీరి అభిమాన శాస్త్ర విషయాలు! "వుద్యోగం పురుషలక్షణం" అని పెద్దలనడం పొరపాటునో గ్రహపాటునో జరిగింది కాబట్టే ఈయనకి డాక్టరీ బలవంతాన్నైనా నేర్పించక తప్పింది కాదు వీళ్ల నాన్నగారికి, వెనకాతల యేమీ లేదుకనక పొట్టకోసం!

డాక్టరుగారు రోడ్డుమీద నడుస్తూంటే రోడ్డుకేకల! కళ్ళాంలేని గుర్రంలా స్వాధీనం తప్పినకాళ్లు కొత్తగా స్వాతంత్ర్యం పొందిన జానీసలా ఎడాపెడా ఎటోపోటు తమకు తోచినట్లు తీసుకపోవటమేగా చెడామడా పేడకళ్లలాంటివాట్లను తొక్కేస్తూ తన్నేస్తూ ఎటుపోవాలో, ఎటు పోయినా మోతెలీకండా (ఒక్కోసారి) వారు పోయి పోయి ఎక్కడో టక్కున ఆగి, గిరుక్కున వెనక్కి తిరిగి (ఎందుకు అనినదీ తెలీక) హోటల్లో కొచ్చి, తిన్నగా లోపలదూరి, వరసనో అరడజను ఇడ్లీలూ వోకాఫీ పుచ్చుకుని, వెంటనే ఖాతాలో ఎక్కించేసినాగానీ యివాం దిన చర్యమీద సవారీ. మొదలెట్టరు!

వీరు కొంతమందికి జాతకం చూట్టం చెప్పటం జరిగిందని వూళ్ళో వోపెద్ద పేరు అది ఆనోటా యీనోటాబడి చివర్నెల్లాగో నాచెవినిబడ్డది. కానీ ప్రతి సోమవార, పోస్టుకొచ్చి ఆదివార, పేపర్లో తమ వారఫలం ఒకటికి రెండు సార్లు చదివితేగానీ అయన మనసు శాంతించినట్టు కనబడదు మరి! [illegible]

పదో [illegible] విద్యలూ కలిసి [illegible] యీ రోజు దీక్షా తీసుకుంటూ [illegible] ఇంట్లో [illegible] ఆడాబరిగా [illegible] తోలేస్తున్నాడు తనముందు నించి శిష్యులు శ్రీ సత్యమూర్తి.

ఆమధ్యనే వీ మూవాడొకడు అప్పు కేసి ఆయన్ దగ్గరికి వైద్యానికి వచ్చాడు నన్నాడు. నేనన్నానూ "నీ అవిడమూ, నన్నూ అన్నాయనా చెయ్యబూను నన్నావుగా? చాల్యాలు! దట్టిపెట్టనీ మాటలు- సంతోషించాలే! నీ అయిడియాకు!"అని. "అసమాన ప్రతిభావంతుడూ, లబ్ధప్రతిష్ఠుడూ" శ్రీ మూర్తి! కాదనగలవా లేవరనీ?!

సుందర రామయ్య

వీరికవితావాణి ప్రజలముంచుచూడ [illegible]కోలేదో..... ప్రతికలే వీరి కవిత్వాన్ని ప్రచురించుకునే భాగ్యాన్ని [illegible]కోలేదే గానీ [పాపం ఉపకలమిం [illegible] గార!] పాపం! వైనివిరిన [illegible] యీ నేలమీదకొచ్చేలా వీరి రచనలు [illegible] వీరినే చేరుకుంటాయి ఎటుతిరిగి [illegible] యీమాటకుగుడుతూ తిరగలేక విసిగిపోయి నిరాశతో జీవితం మీద చెట్టపుట్టి లాన్ని కవర్లు "యేడెడ్ లెటర్ ఆఫీసు" లోకి రూకి ఆత్మహత్యలేసుకుంటాయి- తండ్రి పంపించిన కూతురును "అల్లుడు" [illegible]? .... "అల్లుడి"దగ్గర్నించీ పుత్తరం కోసం [illegible] పదిరోజులు పోస్టాఫీసుదగ్గర పడగాపులు-నిరీక్షణా! ("అల్లుడు" అంటే పత్రికా సంపాదకుడు అని భ్రమ కాస్తా! సుందర రామయ్యగారునాతో చాలాసార్లనుకుంటూవుండేవారు!) యీ [illegible] మూడువారపత్రికలొచ్చేస్తాయ్! [illegible] ఆతురతతో గబగబా పేజీలు తిరగేస్తూ [illegible]ను [illegible] చదివి [illegible] చేస్తూ, చూస్తూ తహతహపడుతూంటే కనీసరంతోనైనా కనీసం వీరిపేరు కనబడ దేమూలా-అక్కడితో నిరాశ. నిపాదిగా వోసిగరెట్ తీసి వెలిగించి నిస్పృహతో దివాజాతంగా కాల్చీకాల్చుకుంటూ దారిపడతాడు. ఎటుపోవాలో తెలీని కాళ్లు అతన్నితిన్నగా ఇంటి దగ్గర దిగబెడతాయి. రాత్రిళ్లు తెల్లార్లూ వీరికవితావాహిని పొంగేసమయం. ఈసమయంలోవీరుతాగే కాఫీలూ కాల్చేసిగరెట్లు(భావోత్పత్తికి ప్రధాన ద్రవ్యాలు కవిగారి పరిభాషలో!) చిరిగే కాయితాలూ-తరిగే ఇంకుబుడ్లూతెక్కిపెట్టేసావారు. ఏ ఎకనామిక్సు- స్టాటిస్టిక్సు సంస్థా చెయ్యలేకపోయిందీనాటి వరకూ. వీరి జీవితంలో నిద్రాదేవి బిగి కౌగిలిని జోకొనో దీర్ఘ రాత్రి తెల్లో!....! వీరికి భావకవిత్వమంటే తెగచిలాకనీ, అది చదవాలంటేనేబద్ధకమనీ, రాయాలంటే బాధనీ శ్రీకవిగారే నాతో స్వయంగా ఎన్నోసార్లన్నారంటే మీరు నమ్మకపోవడానికి దాచి దేముంది కనకా దీట్లో? వచ్చిన భావాల్ని వొచ్చినట్లు చట్టబద్ధంచేస్తూ పోతారు. (గడబద్ధమైన పదాలకోసం భావాన్ని సైతం అవసరముంటేమార్చి వేసి)

కవిగారు ఉబుసుపోకకు కథలు రాస్తారట. కథల్లోని కథ అర్థంకాకపోవడం వీరి ప్రత్యేకత!"అసలవ టూయ్యేవుడక డా రాయడ మో లెక్కిన్ క్యోయ్!" అని ప్రతికథారాయగానే వారు ప్రతి చెవినీ వేసేయత్నములో వున్నప్పుడు ఎవరడిగితే వారికల్లాచెప్పే మొటిటి సమాధానం. యివాపోతే పేద రాసి పెద్దమ్మ కథల్లా ప్రారంభమయే వీరి కథలు బ్రహ్మరాక్షసిలాంటి విలన్ల చేతిలోంచి దేవకన్య ప్రత్యక్షమవడంతో వివాహంతోనో రాజ్యప్రాప్తితోనో ముగుస్తై. మీకవరికీ త్రికవిగారికథలు చదివే యోగంవట్టలేదు గనకగానీ.... అమ్మో! మిమ్మల్ని పదికాలాలపాటు లాసే వుంచాల్సిందిగా కోరుకునేవాళ్ల లలో నేనొకణ్ణే!"కథలపోటీకి పంపుతూన్నాను. ఈకథ వినవోయ్!" అన్నారో సారి.

అసలుసంగతి తెలిసినా వినక తప్పుతుంది కనకనా! "సరే!" అన్నా.

"ఆకథ చారిత్రికాధారాల్తో మొదలయి, జానపదంగా సాగి, సామాజికముతో మారి, డిటెక్టివుగా అంతమయి ది!"

యింకేమటా? "పంపించండి! బాగుంది! బహుమతి వొచ్చినారా వొచ్చు!" అన్న పాపానికి ఆ పూట హోటలుబిల్లు వారిదే!

వీరు మేస్టరీ చేస్తూండడంతో ఆ వృత్తివారికి ఆనవాయితీగా యేటా వచ్చే ఆదాయంలో వీరి భాగానికి ఇద్దరాడపిల్లలూ కేటాయి చబడింది. ఆ లెక్కని పెళ్ళయిన మూడేళ్లల్లోనూ అరడజనవకక తప్పింది కాదు సఖ్య-

శివకామయ్య

వారి [చదువు] వీరితో స్నేహం చెయ్యడానికి మొదట్లో కొత్త పెళ్ళికూతుర్లా కొంత విడియవడ్డా తీరా దగ్గరకొద్దామనుకున్న దల్లా తర్వాత తర్వాత అసలుసరుకు తెలుసుకుని జేజేరెత్తి పారిపోయి దట! అందుచాతనే కామోసు స్కూల్ ఫైనల్ పరీక్ష వీరి కళ్ళెదుటనే ఎన్నోసార్లు తన వుట్టిన రోజు మండగ జేసుకున్నా అన్నిసార్లూ వీరు ప్రేమతో పంపిన బహుమతులు స్వీకరించి దేగానీ, ఏవొక్కసారి "థాంక్సు" అయినా చెప్పిందికాదు కనీసం! [యింకా ఉన్నది].

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

విద్యాశాఖ

సికింద్రాబాద్ గర్ల్స్ స్కూల్స్ ఇన్ స్పెక్షన్ కార్యాలయం

వరంగల్, వయోజన మహిళలకు, సాధారణవిద్య, శిక్షణకొఱకు గవర్నమెంట్ స్పెషల్ స్కూల్స్‌లో ప్రవేశమునకై మహిళల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తువెంట విద్యాయోగ్యత, ముక్కి సర్టిఫికెట్ కాపీలు జతపరుచవలెను.

అభ్యర్థినులు నిబంధనల పూర్తి చేయుచు దిగువనుదాహరించిన విద్యాయోగ్యతలు కలిగియుండవలెను.

(1) దీనత్వంలో వున్న వయోజన మహిళల సహాయతకై ఉద్దేశింపబడిన కోర్సు.

(2) అభ్యర్థినులు తెలుగు, లేక ఉర్దు చదువుట, వ్రాయుట నేర్చియుండవలెను.

(3) విద్యాయోగ్యతలు :
కొత్త 5 వ తరగతి ప్యాసు: అనగా పాత 4 వ తరగతి మరియు VI, VII, VIII తరగతులు తప్పినవారు (పాత: V, VI, VII తరగతులు.)

(4) వయస్సు :
1-7-1968 కు 18-35 సం॥ మధ్య వయస్సు వుండవలెను.

(5) కోర్సుకాలంలో నెలకు రు. 30/- స్టయిపెండ్ యివ్వబడును.

(6) హాస్టల్ నివాసం తప్పనిసరి.

(7) గర్భిణీ స్త్రీలు, వికృతరూపంగలవారు దరఖాస్తు చేయకూడదు. ఎన్నికకు అనర్హులు.

(8) ఎన్నికయిన అభ్యర్థినులు కోర్సు విజయవంతంగా పూర్తి చేసిన తరువాత కనీసం 5 సం॥ డిపార్టుమెంట్‌లో పనిచేయుటకు అగ్రిమెంటు సెక్యూరిటీ బాండ్లు వ్రాసి యివ్వవలెను.

(9) నిమ్నజాతులు, కొండతరగతులకు 100/0 సీట్లు రిజర్వు గలవు.

(10) ఈ కోర్సు 3 సం॥ కాలం వుండును.

(11) దరఖాస్తు నమూనా :
(1) తండ్రి పేరుతో దరఖాస్తుదారిణి పేరు.
(2) విద్యాయోగ్యతలు.
(3) 1-7-68 కు వయస్సు: పుట్టిన తేది.
(4) పుట్టిన ప్రదేశం.
(5) కులం: (నిమ్నజాతులు, కొండతరగతులయిన పేర్కొనవలెను.)
(6) ప్రస్తుత నివాసపు పూర్తి అడ్రసు.
(7) అర్హతగల అధికారిచే జీదవారైనట్లు సర్టిఫికెట్.

(సం) ఇన్ స్పెక్షన్ ఆఫ్ గర్ల్స్ స్కూల్స్)

రాజాబహద్దూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల

నారాయణగూడ, హైద్రాబాద్

కాలేజి 10-6-68 సోమవారము తెరువబడును. పి. యు. సి. హ్యూమనిటీస్, సైన్సు 3 సం. డిగ్రీకోర్సు (ఆర్ట్సు, సైన్సు) పి. యు. సి. హ్యూమనిటీస్ తెలుగు మీడియం తరగతులకు దరఖాస్తు ఫారము 10-6-68 నుండి కాలేజీ కార్యాలయంలో 0-50 న. పై. (పోస్టేజి అదనం) చెల్లించి పొందవచ్చును. తరువాత మార్పులనుబట్టి కాలేజీలో దిగువ నుదాహరించిన కాంబినేషన్లు కలవు:—

పి. యు. సి.

సైన్సు: (1) ఫిజికల్, బయోలాజికల్ సైన్సులు.
(2) గణితములు మరియు ఫిజికల్ సైన్సులు.

హ్యూమనిటీస్ (ఇంగ్లీషు మీడియం)
(1) ఎకనమిక్స్, చరిత్ర.
(2) ఎకనమిక్స్, సివిక్స్.
(3) ఎకనమిక్స్, పోషియాలజి.
(4) సివిక్స్ మరియు చరిత్ర.
(5) చరిత్ర మరియు సోషియాలజి.
(6) మోడరన్ లాంగ్వేజి మరియు చరిత్ర.
(7) మోడరన్ లాంగ్వేజి అండ్ క్లాసికల్ లాంగ్వేజి.
(8) చరిత్ర మరియు క్లాసికల్ లాంగ్వేజి.

హ్యూమనిటీస్ (తెలుగు మీడియం)
(1) చరిత్ర మరియు ఎకనమిక్స్.
(2) సోషియాలజి అండ్ ఎకనమిక్స్.
(3) సోషియాలజి మరియు చరిత్ర.
(4) సివిక్స్ అండ్ ఎకనమిక్స్.

3 సం॥రముల డిగ్రీ కోర్సు:

సైన్సు - కెమిస్ట్రీ, బాటనీ, జూఆలజీ.

ఆర్ట్సు - (1) మోడరన్ లాంగ్వేజి, క్లాసికల్ లాంగ్వేజి, ఎకనమిక్స్
(2) " " సోషియాలజి
(3) " చరిత్ర - పొలిటికల్ సైన్సు
(4) " సోషియాలజి - ఎకనమిక్స్
(5) " పొలిటికల్ సైన్సు-ఎకనమిక్స్
(6) పొలిటికల్ సైన్సు, క్లాసికల్ లాంగ్వేజి-ఎకనమిక్స్

విద్యాయోగ్యతల సర్టిఫికెట్లతో దరఖాస్తులు 20-6-68 లోపున కాలేజీలో అందజేయవలెను.

1968 మార్చి - ఏప్రిల్‌లో జరిగిన యూనివర్సిటీ పరీక్షల ఫలితములు పి. యు. సి. సైన్సు 59.4%, పి. యు. సి. ఆర్ట్సు - 62%, బి. ఏ. 70.6%, బి. ఎస్. సి. 78.

ప్రిన్సిపాల్

వైశ్య వసతి గృహం, కాచిగూడ హైద్రాబాద్

హైద్రాబాద్ కాచిగూడలోని వైశ్య వసతి గృహం 1-7-1968 నుండి తిరిగి తెరువబడును. హాస్టల్‌లో చేరదలచిన అభ్యర్థులు 30-6-68 లోపున రు. 5/- దరఖాస్తు రుసుముతో నిర్ణీత ఫారంతో దరఖాస్తులు కార్యదర్శి వైశ్యహాస్టల్ కాచిగూడ, హైద్రాబాద్‌కు అందజేయవలెను. దరఖాస్తు ఫారములు 15-6-1968 నుండి పని రోజులలో ఆఫీసు వేళలలో లభించును.

జూలూరి వీరేశలింగం గుప్త
కార్యదర్శి

వేములవాడ సారస్వత సమావేశాలు

శ్రీ రాజరాజేశ్వర సాహితీ సమితి స్థాపన

(ప్రత్యేక విలేఖరి)

వేములవాడ, జూన్ 1

వేములవాడ శ్రీ రాజేశ్వర దేవస్థాన కమిటీ ఆధ్వర్యమున, భీమేశ్వరాలయంలో మే 26, 27 తేదీలలో సారస్వత సమావేశాలు అత్యంత వైభవోపేతంగా జరిగినవి.

26వ తేదీ నాడు శతావధాని శ్రీ కోరుట్ల కృష్ణమాచారి అధ్యక్షతన ప్రథమ సమావేశము శ్రీ పి. హెచ్. ఖాసిమ్ ప్రార్థనాగీతంతో ప్రారంభించబడినది. శ్రీ ఆర్. పుల్లయ్య స్వాగతోపన్యాసమిచ్చారు.

శ్రీ డి. హన్మంతరావు సభలను ప్రారంభిస్తూ దేవస్థానం ఆధ్వర్యాన ఇట్టి సమావేశాలు జరుగుట తమకు గర్వకారణమని, సాహిత్యాభివృద్ధికి దోహద మొసగుచు రచయితలను, కవులను ప్రోత్సహించుటకు ఈ దేవస్థానం సర్వదా సంసిద్ధముగా ఉంటుందని అన్నారు.

సాహితీ రంగంలో నిర్మాణాత్మక కృషి జరుగుటకు రాజేశ్వర దేవస్థానం ఒక సాహితీ సంస్థను నెలకొల్పనున్నదని, దీనికి ఆంధ్రప్రదేశ్‌లోని రచయితలు, కవుల సహకారము తప్పకుండా లభించగలదని ఆశిస్తున్నా మన్నారు.

మరుగుపడిన వేములవాడ చరిత్ర యొక్క వివిధాంశాలను వెలుగులోకి తీసికొనిరావడానికి రచయితలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కరీంనగర్ జిల్లా రచయితల సంఘ కార్యదర్శి శ్రీ బి. వెంకటరామారావు మాట్లాడుతూ కరీంనగరం జిల్లా మొదటినుండి కవులకు కాణాచియని, నేడు ప్రోత్సాహంలేక ఎంతో మంది రచయితలు మారుమూలల్లో అణగి మణగియున్నారని వారిని ప్రోత్సహించి వారి రచనలను వెలుగులోకి దీసుకరావడానికి శ్రీ రాజేశ్వర దేవస్థాన కమిటీ పూనుకోవడం శ్లాఘనీయమని పేర్కొన్నారు.

సభాధ్యక్షులు మాట్లాడుతూ, కరీంనగరంజిల్లాలోని రచయితలందరిని ఏకమేదికపైకి తెప్పించే సంస్థ ఎంతయినా అవసరమని, ప్రోత్సాహం లభించనిదే రచయిత రాణించడని అన్నారు.

ధర్మప్రబోధమే సాహిత్య లక్ష్యం

ద్వితీయ సమావేశం శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి అధ్యక్షతన ప్రారంభించబడినది. శ్రీ కప్పగంతుల ప్రసంగిస్తూ రాజేశ్వరుని సన్నిధిలో ధార్మిక సభలకు ప్రత్యేకత వుంటుంది. కాని సారస్వత సభలకు ఉండడమేమిటికిఅని కొందరు అనుకోవచ్చును. కాని సాహిత్యంయొక్క లక్ష్యం మొదటినుండి ధర్మాన్ని ప్రబోధించడమేనని అన్నారు. ప్రతివ్యక్తికీ జాతికీ ఒక సంస్కారము వుంటుందని, మనంఆసంస్కారం పంథాలను దాటి నడువలేమని అన్నారు. సంస్కారమనే పదమునకు అలంకారమనువేరొకఅర్థము కలదని ఒక దేశము యొక్క సంస్కారం ఆదేశానికి ఆభరణము వంటిదని అన్నారు.

సాహిత్యం అత్యుత్తమ ధర్మాన్ని ప్రబోధిస్తూ రసానుభూతిని కలుగజేస్తుందని ఈ రసానుభూతే పరబ్రహ్మానందమునకు సోపానమని అన్నారు.

శ్రీ అమరేశం రాజేశ్వరశర్మ ఉపన్యసిస్తూ ఒక విద్యార్థిగా ఇక్కడ ఉపన్యాసములిచ్చుటకు ఒరవడి దిద్దుకున్న నేను ఇక్కడ మీ అందరి సమక్షంలో ఉపన్యసించే భాగ్యానికి నోచుకోవడం అదృష్టకరమని అన్నారు. నేడుసాహిత్యాన్ని ఉద్ధరించవలసిన ఆవశ్యకత ఎంతోవుంది. సాహితీ వ్యవస్థ డబ్బుతో కూడుకున్నది. ఈ వ్యవస్థకు దేవాలయాలు పూనుకోవడం ప్రశంసనీయమని అన్నారు. వ్యక్తి బాగుపడడానికి భయం, భక్తి ఈ రెండింటిలో ఏ ఒక్కటైనా అవసరమని, భయంలో జానిస ప్రవృత్తి కి ద భక్తిలో ఒకనియమబద్ధమైన, ధర్మబద్ధమైన జీవితం యిమిడి వుందని అన్నారు.

శ్రీ మునుగోటి కృష్ణమూర్తి ప్రసంగిస్తూ పూర్వం సాహిత్యాన్ని రాజులు పోషించుట వలన ఎన్నో గ్రంథరాజములు వెలవడ్డాయని నేడు పాఠకులే పాహిత్యాన్ని పోషించాలని అన్నారు.

శ్రీ నందగిరి అనంతరాజశర్మ కాళిదాస ప్రతిభను గురించి ప్రసంగిస్తూ సంస్కృత భాషయొక్క విశిష్టతను, కాళిదాసకవితలో వివిధ రీతులను పేర్కొన్నారు.

అధ్యక్షులు ప్రసంగిస్తూ సంస్కృత భాష దేవభాషయని ఈ భాషపట్ల గౌరవాభిమానాలు కలిగియుండడము ప్రతి భారతీయుని కర్తవ్యమన్నారు. శుకప్రోక్తమైన భాగవతాన్ని పోతన మెరుగులు దిద్దినాడని పోతన కవితలో ఆధ్యాత్మికచింతన వుందని అన్నారు.

27వ తేదీనాటి ఉదయము శ్రీ వానమామలై జగన్నాథాచారి అధ్యక్షతన తృతీయసమావేశం ప్రారంభించబడినది. శ్రీ ఎన్. గంగాధరాచారి సమావేశాన్ని ప్రారంభిస్తూ వేములవాడ నరిత్రాత్మకమైన ప్రదేశమని. భీమకవి ఇక్కడివాడేనని అనడానికిగల పెక్కు నిదర్శనాలను కీ॥శే॥ దూపాటి వెంకటరమణాచార్యులు వెలుగులోకి తెచ్చినారన్నారు. శ్రీ మరింగంటి రంగాచార్యులు ప్రసంగిస్తూ సాహిత్యమనగా హితమును అభివ్యక్తంచేయునదనియు సాహిత్యంవలన కలిగిన రసానుభూతి ప్రాపంచిక విషయాలను మరిపింపజేసి సమాధిలోని యోగివలె చేస్తుందన్నారు. సౌందర్యోపాసన వలననే ఆనందానుభూతి కలుగుతుందని ప్రతి వస్తువులోని సౌందర్యాన్ని చూచి మనం ఆనందించినట్లే ప్రకృతి శోభను గురించి, పంచభూతముల గురించి తెలిసికొనుట యుందని ఆనందాన్ని పొందడం అలవరచుకోవాలన్నారు.

జ్ఞానంవలన కలిగే ఆనందంకంటే సత్యశోధనవలన కలిగే ఆనందము శాశ్వతమైనదని అన్నారు. సుందరమైన వస్తువును చూచినపుడు హృదయస్పందన కలిగినకవేసాహిత్యాన్ని సృష్టిస్తాడని అన్నారు.

శ్రీ గుండి నరసింహాచార్యుల "బాణోచ్ఛిష్టమిదంజగత్" అను శీర్షికపై మాట్లాడుతూ బాణుడు వాడని శబ్దం లేదని కాదంబరిలో బాణుడు ఉపయోగించిన వివిధ రీతులను పేర్కొన్నారు.

కవిత్వానికి ఆవేశం ప్రధానం

శ్రీ వేముగంటి నరసింహాచార్యులు ప్రసంగిస్తూ కవిత్వం వ్రాయడానికి ఆవేశం అవసరమని ఆవేశము లేక వ్రాసిన కవిత ఉత్కృష్టంగా వుండదని అన్నారు.

కవి కోరేది పాఠకుడి సానుభూతి

శ్రీ జువ్వాడి గౌతమరావు రావు మాట్లాడుతూ దేశకాల పరిస్థితులనుబట్టి కవిత్వం వ్రాయబడుతుందనికవిని నియమానికికట్టువడి వ్రాయమని శాసించడం కూడదనిఅన్నారు.

కవి దృష్టితో కవిత్వం వ్రాస్తాడో పాఠకుడు కూడా ఆ దృష్టితోనే చదివితే కవి యొక్క అంతర్యం అర్థం చేసుకోగల్గుతాడని కవికి ముఖ్యంగా కావలసింది పాఠకుడి సానుభూతి అని అన్నారు.

శ్రీ వి. సాంబశివశర్మ మాట్లాడుతూ సంగీత సాహిత్యాలు సరస్వతీ దేవి యొక్క స్తనద్వయమని, వినినంత మాత్రమునవే సంగీతంవలన ఆనందం కల్గుతుంది. కాని సాహిత్యము నందలి ఆనందం పొందుటకు ఆలోచన అవసరమని అన్నారు.

శ్రీ సేనాపతి రామాచార్యుల తెలుగు సామెతలలోని వైశిష్ట్యాన్ని పేర్కొంటూ చూస్తే చుక్క లేస్తే కుక్క. వంటి ఎన్నో సామెతలను గురించి వివరించారు.

సామాన్యుని భాషలో కవిత్వం వ్రాయాలి

అధ్యక్షులు ప్రసంగిస్తూ నేడు కవులు సాహిత్యంలో సంస్కృత క్లిష్ట సమాసాలు వాడుతున్నకొద్దీ కవిత్వం జనానికి దూరంగా పోతున్నదనీ పామరజనానికి అర్థమయ్యే భాషలో కవిత్వం వ్రాస్తే దానివిలువ ఏమాత్రం తగ్గదని అన్నారు.

ఆ తర్వాత శ్రీ రాజరాజేశ్వర సాహితీ సమితి స్థాపించబడినది. పై సమితికి అధ్యక్షులుగా శ్రీ డి. హన్మంతరావు ఉపాధ్యక్షులుగా, ప్రతాప్ మృత్యుంజయం కార్యదర్శిగా శ్రీ ఎన్. ప్రభాకర్ సహాయ కార్యదర్శిగా శ్రీ జి. చంద్రమౌళి మరియు 15 మంది కార్యవర్గ సభ్యులు నామినేట్ చేయబడినారు.

వివిధ ప్రాంతాలనుండి పెక్కుమంది ప్రతినిధులు వచ్చారు. సాయంత్రం శ్రీ కృష్ణమాచారి శతావధాని కోరుట్ల అధ్యక్షతన జరిగిన కవి సమ్మేళనాన్ని శ్రీ జువ్వాడి గౌతమరావు ప్రారంభించారు. ఈ సమ్మేళనంలో శ్రీ వానమామలై జగన్నాథాచారి, వెముగంటి, మునుగోటి, వేదాంతం, మల్లికార్జున్, మామిడిపల్లి సాంబకవి, సేనాపతి, కనపర్తి, పురాద్ర, ఆర్ పుల్లయ్య, విశ్వనాథశర్మ, రఘుపతి, పోదెట్టి, మురళీధర్, సి. హెచ్. రాజలింగం, కమల్ కరీంనగర్‌లు రాత్రిగాని తమ కవితలద్వారా శ్రోతల నానందపరిచారు.

రెండురోజులు జరిగిన ఈ సమావేశాలను సమీక్షిస్తూ వీటి విజయానికి తోడ్పడ్డ స్థానిక శ్రీ డి. హన్మంతరావు యువకులకు వివిధ ప్రాంతాలనుండి వచ్చిన సాహితీ ప్రియులకు కృతజ్ఞతాంజలులు సమర్పించారు. దేవస్థాన కమిటీ కార్యదర్శి శ్రీ వెంకటేశ్వర్ రావు కవులను వస్త్ర చందన తాంబూలాదులతో సత్కరించారు.

దేవస్థాన భావి కార్యక్రమాలను వివరించుచు, రెండురోజులు జరిగిన సమావేశాల విజయానికి తోడ్పడ్డ వారందరికీహార్దికకృతజ్ఞతలందజేశారు

చిత్రసమీక్ష:

బందిసీ

బిమల్ రాయ్ ప్రొడక్షన్స్‌వారి "బందిసీ" చిత్రం శుక్రవారంనాడు నగరంలో విడుదలైనది.

ఉత్తమ చిత్రాలు రావడము లేదనే విమర్శకులకు "బందిసీ" సవాల్ అనాలి. నేడు నిర్మితమవుతున్న చిత్రాలన్నీ ఉదాత్తమైనవనీ చెప్పడానికీవీలు లేదు. అయితే మంచి చిత్రాలు రావడం లేదనడం పొరపాటే. ఒక్కొక్క చిత్రానికి ఒక్కొక్క లక్ష్యము, ధ్యేయము ఉండడం కద్దు. ప్రతి చిత్రమూ ప్రతి ఒక్కరికీ నచ్చకపోవచ్చు. కొన్ని చిత్రాలు కొందరికీ, మరికొన్ని ఇంకొందరికీ నచ్చడం పరిపాటి. అలాగే "బందిసీ" కూడా ప్రఖ్యాత దర్శకులైన బిమల్ రాయ్ చేతుల్లో "బందిసీ" ఒక అపూర్వమైన చిత్రరాజంగా తయారైనది.

బలమైనకథావస్తువు, హృదయాన్ని కదిలించే సంఘటనలు, సన్నివేశాలూ, భావగర్భితమైన పాటలు, ఈ చిత్రానికిజవమూజీవమూనూ. జైలునాలుగు గోడలమధ్య ఖైదీలు ఎదుర్కొనేకష్టాలను చూపించే చిత్రాలు ఇదివరకు మనం చూశాము. కానీ "బందిసీ"లో ఒక పల్లెటూరి యువతి జైలులో తన జీవితాన్ని ఎలా గడుపుతుందో చూస్తాం. ఇదొక వినూత్న ప్రయత్నము. ఇందుకు శ్రీ బిమల్ రాయ్ బహుధా ప్రశంసనీయుడు.

ఒక పల్లెటూరిలోని పోస్టుమాస్టరు కూతురు కళ్యాణి (నూతన్). చిన్నప్పుడే తల్లి అన్న చనిపోతారు. కళ్యాణికి తల్లి లేని లోటును తండ్రి తీరుస్తాడు. అత్యంత ప్రేమతో కళ్యాణిని పెంచుతాడు. కళ్యాణికూడా తండ్రిని తన ప్రాణ సమానముగా చూసుకుంటుంది. ఆ ఊళ్లోనే కుమార్ అను నాయకుడు (అశోక్ కుమార్) ఉంటాడు. స్వాతంత్ర్యోద్యమంలో పని చేస్తుంటాడు. పెక్కుసార్లు జైలుకు వెళ్తాడు. కొన్ని విచిత్ర పరిస్థితుల్లో కుమార్ కళ్యాణిలు కలుసుకోవడము జరుగుతుంది. మొదటి చూపులోనే కళ్యాణి ఆ కుమార్‌కు ప్రేమ జనిస్తుంది. సైనికుల ఆధీనంలో ఉన్నప్పటికీ కుమార్ తరుచుగా కళ్యాణితండ్రి అయిన పోస్టుమాస్టర్ వద్దకు వస్తుంటాడు. అలా క్రమేణా కళ్యాణి, కుమార్‌ల మధ్య సాన్నిహిత్యం ఏర్పడుతుంది. ఓ మారు కళ్యాణి ఇంటికి అర్ధరాత్రి జ్వరముతో బాధపడుతూ వస్తాడు. కళ్యాణి మొదట అతన్ని వారించినప్పటికీ, అతనిబాధను చూసి ఇంట్లోఆశ్రయమిస్తుంది. కాస్సేపటికి సైనికులుకుమార్‌ను వెదుకుతూ పోస్టుమాస్టర్ ఇంటికివస్తారు. కళ్యాణి కుమార్‌లు ఒకచోట ఉండగా పోలీసులు పట్టుకొంటారు. అప్పుడు కళ్యాణి తన భార్య అని కుమార్ పోలీసులకు చెప్పి వారి వెంట వెళ్ళిపోతాడు. మరునాడు మళ్ళీ పోస్టుమాస్టర్‌తో కలిసి కళ్యాణిని తాను పెళ్ళి చేసుకుంటానని చెప్పాడు. పోస్టుమాస్టర్ కొన్నాళ్ళు ఆలోచించుకొని సరే అంటాడు- ఈ లోపునకుమార్ పట్నం వెళ్ళిపోతాడు. కళ్యాణి అప్పటికే యుక్తవయస్సులో ఉంటుంది. ఊరంతా ఒకటై, కళ్యాణి పెళ్ళి ఎందుకు చేయరాదు లేదని, అడుగుతారు పోస్టుమాస్టర్‌ను. అందరూ పోస్టుమాస్టర్‌ను దూషిస్తుంటారు.

పెళ్ళి చేసుకొంటానని వాగ్దానము చేసిన కుమార్ పత్తా లేకుండా వెళ్ళిపోయాడు. ఉత్తరాలకు జవాబు ఇవ్వలేదు. పట్నములో ఒక ప్రభుత్వోద్యోగి బిడ్డను పెళ్ళిచేసుకున్నాడన్న వార్త కళ్యాణికి తెలిసి నిశ్చేష్టురాలవుతుంది. తండ్రికి చెప్పకుండా పట్నం వెళ్ళిపోతుంది. ఇక ఇక్కడి నుంచి కళ్యాణి అనేక కష్టాలను ఎదుర్కొంటుంది. ఒక ఆసుపత్రిలోపని మనిషిగా చేరుతుంది. కుమార్ భార్య ఆ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంటుంది. కుమార్ భార్యకు టీలో విషం కలిపి ఇచ్చినందున పోలీసులకు వశమై పోతుంది. ఇక ఇక్కడి నుంచి జైలు జీవితాన్ని అనుభవిస్తుంది. జైలులోని ఒక ఇన్చార్జు కళ్యాణిని ప్రేమిస్తాడు. కానీ కళ్యాణి తిరస్కరిస్తుంది. ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి వెళ్ళిపోతాడు అతను. కళ్యాణి తన గతవిశేషాన్ని వ్రాసి జైలర్‌కు ఇస్తుంది. కళ్యాణి ఆ జైలరుకు వాత్సల్యం కలుగుతుంది. ఆ జీవిత చరిత్రను డాక్టర్ తల్లికి పంపిస్తాడు. డాక్టర్ తల్లి అది చదివి కళ్యాణిని తన కోడలుగా స్వీకరిస్తానని జైలర్‌కు లేఖ వ్రాస్తుంది. కళ్యాణికి ఈ విషయం చెప్తాడు. ఈలోపున, కళ్యాణి జైళ్ళల్లో అదర్శనంతమైన సేవచేసినందుకు అధికారులు ఆమె శిక్షను సగంలో విడుదల చేస్తారు. డాక్టర్ తల్లి వద్దకు జైలర్ కళ్యాణిని పంపిస్తాడు. మధ్యమార్గంలో తిరిగి కుమార్‌ను విచిత్ర పరిస్థితిలో కలుసుకుంటుంది. రోగపీడితుడైనకుమార్‌ను తిరిగి చేపట్టుతుంది. ఇది టూకీగా కథ.

ఆద్యంతము కథ లిగువుగా నడుస్తోంది. "బందిసీ" చిత్రానికి సూత్రధారిగా దర్శకుడు పనిచేస్తుంది. ఆమెనటన తారస్థాయికి చేరుకుంది. అశోక్ కుమార్, ధర్మేందర్ మొదలగు నటులు బాగా నటించారు. ఒక అమాయిక స్త్రీ కి సమపరిస్థితులను ఎలా ఎదుర్కొంటుంది ఈ చిత్రంలో చూడవచ్చు. బిమల్ రాయ్ దర్శకత్వ నైపుణ్యానికి ఇది వన్నె చేకూరుస్తుంది. ఎస్ బర్మన్ సంగీతంబాగుంది. జ్ఞాపకం పెట్టుకోదగ్గపాటలులేకున్నా భావగర్భితంగా, ఆలోచనలు రేకెత్తించేవిగా ఉన్నాయి. ప్రతి ఒక్కరూతప్పకుండా చూడవలసిన చిత్ర రాజము ఇది: నేడు ఇలాంటి చిత్రాలే అత్యవసరం.

భారత్ స్కౌట్స్ గైడ్సు
జిల్లాశాఖ సమావేశం

హైద్రాబాదు, జూన్ 1

భారత్ స్కౌట్స్ గైడ్సు సంస్థ జిల్లాశాఖ సర్వసభ్య సమావేశం యీ నెల 15 వ తేదీ ఉదయం 11-30లకు చార్మినార్-ఉలూం గవర్నమెంట్ హైస్కూలు ఆవరణలో జరుగుంది.

6 వ సంయుక్త వారం

అనుపమ ఫిలిమ్స్:

ఈడూజోడూ

(తెలుగు)

తా: జగ్గయ్య, జమున, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం, హేమలత, మణిమాల.

కమల్ - హైద్రాబాద్
రాజేశ్వర్ - సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.

3 వ వారం:
శ్రీ రామా వరంగల్ శ్రీ ప్రభాత్ నిజామాబాద్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

10 వ వారం

బసంత్ - నటరాజ్
హైదరాబాద్ సికింద్రాబాద్



15 వ ప్రఖ్యాత వారము



దీపక్ - హైద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.

—నవయుగ.

16 వ సంయుక్త వారం

చిత్రసంగీతంలో జీవనాగీతమాలలో ప్రేక్షకుల హృదయాలలో పేరెన్నికగన్న చిత్రం

పుష్ప పిక్చర్స్ వారి:

తాజ్ మహల్ (ఈస్టుమన్ కలర్)

తా॥ జీనారాయ్, ప్రదీప్ కుమార్, రెహమాన్, వీణ, జలీన్, హెలెన్, మినోముంతాజ్.

దర్శకత్వం: ఎమ్. సాదిక్. సంగీతం: రోషన్. లిరిక్స్: సాహిర్.

ప్రభాత్ - హైద్రాబాద్ అలంకార్ - సికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30.

మరియు స్టేట్—బారంగాబాద్ —విజయ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

యువతీ, యువకులారా మీరు జీవితాధ్యాయంలో ప్రవేశించుటకు అభిలాషవుంటే యీ చిత్రాన్ని తప్పక చూడండి.

నటరాజ ప్రొడక్షన్: ఫస్టులవ్

(వధూజనులకు మాత్రమే)

తా: కుమారి నాజ్, మహమూద్, రాజ్ మెహర, అమర్, ప్రతిభాల.

నిర్మాత, దర్శకుడు: వేద్ మదన్, రాయల్ హైద్రాబాద్ ఆది, సోమ 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30.

సంగీతం: దత్తారామ్, మనోహర్ సికింద్రాబాద్ ఆది, సోమ 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

8 వ మహత్తర సంయుక్త వారము

వాల్టా ప్రొడక్షన్స్:

పరువు ప్రతిష్ఠ

తా॥ ఎన్. టి. రామారావు, అంజలి, గుమ్మడి, కన్నాంబ.

కథ స్క్రీన్‌ప్లే డైరెక్షన్: మానాపురం అప్పారావు. సంగీతం: పెండ్యాల నాగేశ్వరరావు.

సాగర్ హైద్రాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

మరియు లక్ష్మీ- వరంగల్ ప్రభాత్- ఖమ్మంమెట్టు

—వాణి రిలీజ్.

3 వ వారము

ఆకర్షణీయమైన నృత్యములతో ప్రేక్షకుల నానందపరచు మహత్తర గాథా చిత్రం

ఎ. జి. ఫిలిమ్స్:

ఏక్ రాజ్

తా: జమున, కిషోర్‌కుమార్, ప్రాణ్, అగా, మదన్‌పురి, టున్‌టున్, లలితాపవార్.

దర్శకత్వం: శక్తిసామంత్. సంగీతం: చిత్రగుప్త.

ప్యాలెస్- హైద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.

—ధనలక్ష్మి పిక్చర్స్ విడుదల.

రాష్ట్రపతి అవార్డు అభినందనలు

[illegible]

హైదరాబాదు, జూన్ 1

[illegible] అధ్యక్షుడు [illegible] శ్రీ [illegible] పైనారు [illegible] ఎన్నికైనారు. [illegible] శ్రీయుతులు [illegible] అర్. [illegible] బోర్డర్, ప్రధానమంత్రి [illegible] కార్యదర్శి [illegible].

జాయింటు సెలక్టు కమిటీ

హైదరాబాదు, జూన్ 1

1962వ సంవత్సరపు రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయము బిల్లును పరిశీలించుటకు [illegible] జాయింటు సెలక్టు కమిటీ ఏర్పాటుచేశారు. [illegible] ఈ 17వ తేదీ సాయంత్రము 3 గంటలకు [illegible] కమిటీ గదులలో సమావేశమగుతుంది.

[illegible] శ్రీయుతులు అర్మాన్ [illegible], కామ్యూట్ [illegible], మారుతి, [illegible] ప్రసాద్.

6 వ సంయుక్త వారం

[illegible] యోగ్య. కావ్యమైన పాట విడుదల.

బి. ఆర్. ఫిలిమ్స్:

గుమ్ రాహ్

నిర్మాత, దర్శకుడు: బి. ఆర్. ఛోప్రా. సంగీతం: రవి.

నటీనటులు: అశోక్ కుమార్, మధుబాల, సునీల్ దత్.

దిల్ షాద్ హైదరాబాద్ — అజంతా సికింద్రాబాద్

ప్రదర్శనలు రోజుకు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

మరియు గుల్జార్ — భాగ్యనగర్.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ వారి విడుదల

7-6-63 శుక్రవారం మ॥ 12-30కు విడుదల

[illegible] మహత్తర కుటుంబ గాథా చిత్రం.

వాసు ఫిలిమ్స్ (మద్రాసు)

"ఛరోసా"



తా: గురుదత్, ఆషాపారిఖ్, మహమూద్, సుభాషిణి, ఓంప్రకాష్, కన్హయ్యలాల్, సుధీర్‌కుమార్, లలితాపవార్.

దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.

రాయల్ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్

మరియు ముకరం ఛాయా, చిత్రలేఖ బీదర్, రమేష్ నిజామాబాద్

తదుపరి మార్పు: సాదియా-భారంగాబాద్.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల

త్వరలో విడుదల



తా: ఎన్. టి. రామారావు, కాంతారావు, కృష్ణకుమారి, రాజసులోచన, కన్నాంబ, రేలంగి, గిరిజ, మిక్కిలినేని పెరుమాళ్లు.

సంగీతం: ఘంటసాల.

కమల్ హైదరాబాద్. — అలంకార్ సికింద్రాబాద్.

మరియు మార్కండేయ వరంగల్ — హనుమాన్ రోడ్ మార్.



హైదరాబాద్-ఎ

సోమవారం జూన్ 3

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత కార్యక్రమ వివరణ, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: ప్రయాగ రంగదాసుగారి కీర్తనలు 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 బె. విజయలక్ష్మి, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి పాటలు, 8-30 డి. ఆర్. పార్వతీకర్ దక్షాధ్రేయ వీణ, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 ఆర్. కృష్ణమూర్తి: వీణ, ఆర్. రామనాథన్: వయొలిన్, 1-30 లలిత సంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 పాలరాగి: నిలయ విద్యార్థులు, 2-10 ఉ-వా, 2-30 మ్యూజిక్-ఇ-ఆజాద్ సై రేడియో సర్కస్, 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, కార్యక్రమ వివరణ, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 ఉర్దూలో కార్యక్రమము, 6-50 విశ్వవిపంచి ప్రజా సన్మానం, 7-00 తె-వా, 7-15 ప్రసంగము (ఉర్దూ) 7-30 హైదరాబాదు బి వలె, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 డి. ఆర్. పార్వతీకర్: స్వరమండల్, 9-45 రసమయి (విజయవాడ నుండి రిలే), 10-00 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన, బె. విజయలక్ష్మి 2-30 పరిసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 విజయవాడ వలె 8-30 ఢిల్లీ నుండి రిలే. 8-40 విజయవాడ వలె, 8-55 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-25 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే), 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటివిశేషం, 7-20 నాట్: ఖవ్వాలి, 7-30 ఆర్. కృష్ణమూర్తి: వీణ ఆర్. రామనాథన్: వయొలిన్, 8-00 ఆం-వా, 8-15 హైదరాబాద్ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 ఆర్. కృష్ణమూర్తి: వీణ, ఆర్. రామనాథన్: వయొలిన్, 1-30 భారతదేశం: సైనాభూతము రూపకము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, ప్రకటనలు ధరలు వాతావరణసూచన 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 చిత్తూరు సుబ్రహ్మణ్యపిళ్ళ: సంగీత కచేరి, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-45 రసమయి సాహిత్య కార్యక్రమం, 10-00 భక్తిరంజని, 10-35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

రాబోవు మార్పు:

సాగర్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

అనురూప పిక్చర్స్:

అనురాగం

(గొప్ప తెలుగు సాంఘిక చిత్రం)

తా: భానుమతి, జి. వరలక్ష్మి, గుమ్మడి, చలం, హరనాథ్, రేలంగి, రమణారెడ్డి, గిరిజ, వాసంతి.

సంగీతం: పెండ్యాల. దర్శకత్వం: రామినీడు.

నిర్మాతలు: టి. హనుమంతరావు, డి సూర్యనారాయణ.

—వారి విడుదల.

ఎర్రచైనా వింతలు

చైనాలో కార్మిక సంఘాలు పార్టీకి బంట్లు

సోవియట్ రష్యా కార్మిక సంఘాలు కార్మిక సంక్షేమంకంటే పాటుపడతాయి. కాని, కమ్యూనిస్టు చైనాలో పరిస్థితి యిందుకు పూర్తిగా భిన్నం. కార్మిక సంక్షేమం గాక, పార్టీ విధానాలను ప్రచారం చేయడమే అక్కడి కార్మిక సంఘాల ప్రధాన బాధ్యత.

అంతేకాదు నేటి చైనాలో కార్మికుల అంతరంగిక వ్యవహారాలలో కూడా సంఘాలు జోక్యం కలుగజేసుకుంటున్నాయి. చైనాలో కార్మికునికి ఆ తరంగిక జీవనమ టూలేదు. ప్రతి విషయమూ పార్టీకి తెలియవలసిందే. పార్టీ యిందుకు కార్మిక సంఘాలను బంటులుగా ఉపయోగించుకుంటుంది. కార్మికుల అంతరంగిక జీవనంపై ఆ సంఘాల నియంత్రణుంటుంది.

చైనాలో కార్మిక సంఘాలు పార్టీ ఏజెంట్లుగా పనిచేస్తాయని వాటికి కలదని అంగీకరించబడింది. డెయిలీ వర్కర్ అనే పీకింగు పత్రిక 1961 సెప్టెంబరు 19 వ తేదీనాటి సంచికలో యిలా వ్రాసింది: "కార్మిక సంఘాల నాయకత్వం పూర్తిగా పార్టీ చేతుల్లో వుంది..... కార్మిక సంఘాల పాత్ర పార్టీకి సహాయకాలుగా వుండటమే".

ఉద్యోగులూ, కార్మికులను గురించిన పూర్తి సమాచారాన్ని సేకరించడం చైనాలో కార్మిక సంఘాల విధులలో ఒకటి. కార్మిక సంఘాల పనిలో యీ ముఖ్యమైన అంశాన్ని గురించి "డెయిలీ వర్కర్" పత్రిక 1962 అక్టోబర్ 27 వ తేదీ సంచికలో ప్రస్తావించబడింది.

కార్మికుల కుటుంబాల వ్యవహారాలన్నిటినీ కార్మిక సంఘాలు సర్వే చేస్తాయి. వివాహాలు కూడా కార్మిక సంఘాల అంటే పార్టీ అనుమతితో జరుగవలసిందే.

సెలవుకోసం కార్మికుల కడగండ్లు

స్వగ్రామం వెళ్లడానికి సెలవుపెట్టాలంటే కార్మికులు పాటించవలసిన నిబంధనలేమిటి? అన్న ప్రశ్నకు ఒక పత్రికా సంపాదకుడిచ్చిన సమాధానం యిది:

స్వగ్రామం వెళ్ళడానికి సెలవు పెట్టాలంటే క్రిందిదూడు నిబంధనలూ పాటించబడాలి.

ఒకటి మధ్యలో అంతరాయం లేకుండా ఆ కార్మికుడు కనీసం పూర్తిగా ఒక సంవత్సరం పనిచేసి వుండాలి.

రెండు ఆతడు తల్లిదండ్రులతోనూ, బాధ్యతతోనూ కలసివుండరాదు. ఆతడు తలిదండ్రులతో కలిసివుంటే, ఆయిట భార్య వుండరాదు.

మూడు ప్రభుత్వం ప్రకటించిన సెలవుదినాల్లో ఆతడు తన కుటుంబంతో గడపరాదు.

మరో ప్రశ్నకు ఆ పత్రికా సంపాదకుని సమాధానం యిది:

"కార్మికుడు తన భార్యతో కలిసి ఒకే యింటవుంటే, ఆతనికి స్వగ్రామం వెళ్ళడానికి సెలవు యివ్వరు. ఈ విధంగా సెలవు మంజూరుచేస్తే, చాలా మందికి సెలవు యివ్వవలసి వస్తుంది. ఇందువల్ల ప్రభుత్వానికి నష్టం వస్తుంది. భారం హెచ్చుతుంది. పరిస్థితులు మారేవరకూ, యీ సమస్యా పరిష్కారం ఆగవలసిందే".

భార్యా-భర్తలు వేర్వేరు స్థానాలలో పనిచేస్తూ వున్నప్పుడు, వారిలో ఒకరికి సెలవుయిస్తే, రెండోవారికి సెలవు యివ్వరు. "ఇద్దరికీ సెలవుయిస్తే దేశంలో వస్తూత్పత్తి పడిపోతుంది".

ఇవీ చైనాలో కార్మికులకుగల "హక్కులు" కార్మికుల జీతకూడా వారి "రాజకీయ స్థాయి"నిబట్టి నిర్ణయించబడుతుంది. కార్మికుడు ఎంత నిష్ఠతోనూ, సమర్థతతోనూ పనిచేసినప్పటికీ, "పార్టీ రాజకీయ సిద్ధాంతాలను పూర్తిగా ఆకళింపు చేసుకుని. ఆచరిస్తాడనే నమ్మకం కుదిరితేనే తప్ప, వారికి జీతం పెంచరు. సైపడవు లివ్వరు.

... .

భారతదేశంలో పొగాకు ఉత్పత్తి

ప్రపంచంలో పొగాకు పండించే దేశాలలో ఇండియాకు తృతీయ స్థానం

న్యూఢిల్లీ, జూన్ 1

ప్రపంచంలో పొగాకు అత్యధికంగా పండించే దేశాలలో భారతదేశం మూడవది. భారతదేశంలో పండించిన పొగాకు పూర్వంనుంచీ బాగా అమ్ముడుపోయే దేశాలలో ముఖ్యంగా పేర్కొనవలసిందిగా బ్రిటన్.

దేశంలో పొగాకు పండించే రాష్ట్రాలలోఆంధ్రప్రదేశ్ దేశాగ్రతాంబూలం. దీని తర్వాత పేర్కొనవలసిది గుజరాతు, మూడవ స్థానం మైసూరుకు లభించింది.

కేంద్ర ప్రభుత్వ ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన ఆర్థిక, గణాంక డైరెక్టొరేటు కార్యాలయం ప్రచురించిన "భారతదేశంలో పొగాకు" అనే పత్రిక శాలూకు పదియవ సంచికలో 1960-61 లో భారతదేశంలో పొగాకు పంటకు సంబంధించి సమగ్రంగా సమీక్షించడమే కాకుండా 1956-57నుంచి 1960-61 వరకు ఇందుకు సంబంధించిన ముఖ్యమైన సంఖ్యా వివరాలను తెలిపి చేయడం జరిగింది. వివిధ రాష్ట్రాలలో పొగాకు పండించే ప్రాంతంయొక్క విస్తీర్ణం, పొగాకు ఉత్పత్తి, పంట దిగుబడి, విదేశీ వాణిజ్యం, ధరలు మొదలైనవాటిలో వచ్చిన మార్పులను, పెరుగుదలను సూచించే వివిధ చార్టులు పట్టికలు ఈ సంచికలో ప్రచురించారు. ప్రపంచంలో పొగాకు పండించే ఇతర ముఖ్యమైన దేశాలలో పొగాకు ఉత్పత్తి, పంట దిగుబడి, విదేశీ వాణిజ్యంవంటి అంశాలకు సంబంధించిన వివరాలు కూడా ఈ సంచికలో ప్రచురించారు.

....—

విదేశ మారక నిబంధనల ఉల్లంఘన కేసులు

న్యూఢిల్లీ, జూన్ 1

విదేశ మారకపు నిబంధనల చట్టం ఉల్లంఘన కేసులు అరవై 1963 ఏప్రిల్ నెలతో తీర్పు చేయబడినాయి. మొత్తం రూ. 64,250 పెనాల్టి విధించబడింది. సుమారు రూ. 1214 విలువ చేసే విదేశ ద్రవ్యం స్వాధీనము చేసుకొని, కేంద్ర ప్రభుత్వ ఖాతాకు జమకట్టబడింది.

....—

భారత్ ఉన్నత పాఠశాల 28వ వార్షికోత్సవం

జమ్మూ బజార్ గోషామహల్‌లోని భారత్ ఉన్నత పాఠశాల 28వ వార్షికోత్సవం నేడు సాయంత్రం 6-30 లకు (బి. రాందేవ్ అధ్యక్షతన జరుగుతాయి. రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఉత్సవాలను ప్రారంభిస్తారు. మర్నాడు రాత్రి 7 గంటలకు పాఠశాల ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ సందర్భంలో నాటక ప్రదర్శనలు జరుగుతాయి.

లేఖావళి

కాదులూర్ గ్రామములో పోస్టాఫీసు అవసరత

ఆర్యా!

ఆందోలు తాలూకా కాదులూరు గ్రామములో పోస్టాఫీసు లేనందున లేక్కాలు నుండి టపాసకాలములో అందనందున రానున్న వర్షాకాలము దృష్ట్యా మా గ్రామానికేగాక పరిసర గ్రామాల ప్రజలకు అనేక ఇబ్బందులు కలుగును. ఇక్కడ పంచాయతి కమిటీ ఉన్నది. గ్రామ పరపతి సహకార సంఘము ఉన్నది. ఇంకా అనేక సంస్థలు కలవు. ఇక్కడ పోస్టాఫీసు స్థాపించిన ప్రభుత్వానికి ప్రస్తుతము 25 రూపాయలు ప్రభుత్వమునకు లాభము కలుగును. చుట్టుప్రక్కల నున్న అనేక గ్రామాలకు పోకర్యములు కలుగును.

ఇట్లు

ఎస్, అంజయ్య

పంచాయతి కమిటీ

కాదులూర్, తా॥ ఆందోలు.

వాటేసర్వ్ వాకవారాలు:

మెసర్స్ కల్వసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు

ఫోన్ నెం. 41412 (42262)

హైదరాబాద్, జూన్ 1

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలకులు బియ్యం	53-00 56-00
గుజ్జలు	57-00 59-00
నెం 19 నెంబర్లు	50-00 58-00
దొడ్డు బియ్యం	47-00 51-00
బసంగి	50-00 52-00
నానకరాంలు	54-00 58-00
బంగారు తీగెలు	64-00 66-00
గొల్లెలు బియ్యం	44-00 48-00
24 నెంబర్లు	60-00 68-00
ఎస్. కె. కె. బియ్యం	60-00 67-00
కొత్తసాంబర్లు	64-00 71-00
పాత సాంబర్లు	66-00 78-00
కుసుమ బియ్యం	59-00 61-00
చుక్కొన్నలు	33-00 35-00
చెట్టిఖొన్నలు	29-00 35-00
తెల్లఖొన్నలు	42-00 48-00
పసుపు	145-00 146-00
కందులుపెద్దవి	61-00 67-00
కందులుచిన్నవి	59-00 61-50
మనుములు	70-00 75-00
సెనగలు	46-00 46-50
పెసలు	49-00 47-00
ఉలవలు	31-00 31-50
బెల్లం	85-00 95-00
మిరపకాయలు	190-00 280-00
చింతపండు	45-00 70-00
వుల్లిగడ్డ	11-00 18-00
యెల్లిగడ్డ	75-00 90-00
తెల్లనువ్వులు	95-00 110-00
ఆముదాలు	55-00 56-00
ధనియాలు	70-00 75-00
కుసుమలు	49-00 50-00
జలాతిపల్లు పెద్దది	110-00 111-00
ఇలాతిపల్లు సం॥ 18	75-00 83-00
బన్సిగోధుమలు	60-00 70-00
శర్బతిగోధుమలు	52-00 57-00
ఎండిపప్పు పెద్దది	85-00 88-00
ఎండిపప్పు చిన్నది	77-00 78-00
సెనగపప్పు	54-00 55-00
మినుపపప్పు	100-00 102-00
పెసరపప్పు	66-00 69-00
పల్లుకూరెలు 10కిలో	18-00 18-06
కల్నిపిండి	25-50 26-00
అనుములు	33 00 35 00
ప్రత్తి గింజలు	36-00 38-00

విక్రయ పత్రం ప్రకటన

ఇందుమూలమున, ఎల్లరకు, తెలియపరచు విషయం నేనగా నా పైన అగు శ్రీ [illegible] పెటయ్యగారి పత్నియగు శ్రీమతి కసువ ఈశ్వరమ్మ, నాబాల్యపు కలలజాయి స్వంత ఇల్లు మున్సిపల్ నెంబరు 15-2-143/144 మజీదుబాబుగంజు హైదరాబాదు, ఎ.పి.లో గలదు, ఇరిదు [illegible] చేయుటలేదనినది. సదరు కసువతలబాయి, నాకైంటుయగు కస్తూరేశ్వరమ్మతో, సదరు ఇల్లు విక్రయగురిగి, సంధానపొంది ఎకురారుగా నామ వ్రాసియిచ్చెను. ఇట్టి యింటి బాబతులో ఎవరికైన ఎదేని అభ్యంతరం వున్న యెడల, ఈ వార్తలోగా, నా ఆఫీసులోపల ప్రవేశపెట్టి సదీభాలు దాఖల్ చేయగలరు. ఈ ప్రకటన వారంరోజులు గడిచిన పిమ్మట ఆక్షేపణలు లేనట్లు భావించబడి విక్రయపత్రం, రజిస్ట్రేషన్ (వ్రాయించుక, రిజిస్ట్రి) చేయించుకునబడును. మరియు ఇల్లు స్వాధీనం చేసుకునబడును.

ఇట్లు

వి. వి. గుప్త

అడ్వొకేట్.

ఆయుధములు, తుపాకుల వేలం అమ్మకం

దిగువ సుదాయించిన ఆయుధ సామాగ్రిని, సిటి పోలీస్ హెడ్ క్వార్టర్స్, ఆర్మ్స్ డి, పేట్లబురుజు, హైదరాబాద్, (ఆం.ప్ర.) యందు 10-6-1963 ఉ॥ 10-30 గం॥ బహిరంగ వేలం చేయబడును. ఎమ్.ఎల్. నుపాకులు మినహా మిగతా దస్త్రి ఎలా విలువయుక్త జప్తుచేసి స్వాధీన పరుచుకోబడియున్నది.

ఆయుధముల వివరములు	పరిమాణం	విలువగుల్గిన క్రమ రాహిత్యమైన ధరలు
(1) పిస్టోల్లు	12	రు. 25/- నుండి 100/-
(2) ఎమ్. ఎల్. పిస్టోల్లు	22	రు. 5/- నుండి 75/-
(3) ఎమ్. ఎల్. రివాల్వర్స్	15	రు. 10/- నుండి 50/-
(4) కార్బయిన్ (స్ట్రెయిట్ బస్)	4	రు. 50/- నుండి 100/-
(5) ఎస్. బి. ఎమ్. ఎల్. గన్స్	19	రు. 10/- నుండి 25/-

లైసెన్సు కలిగియున్నవారు, తమకు ఎంతసంఖ్యవరకు కలిగియుండుటకు హక్కు కలిగియున్నారో అట్టి వారికి ఆయుధములను నిర్ణయింపబడిన సైక్రమమైన ధరల ప్రకారం పాటవుండును. ఈ వేలంలో ఎంతసంఖ్యవరకు కొనగలుగుటకు లైసెన్సు పొందియున్నది సంబంధించిన అధికార్ల నుండి సర్టిఫికెట్ చూపించవలెను.

ఎవరయిన వ్యక్తిగతమైన పాటదార్లు వేలం ప్రదేశంలో పాటలో 25 శాతం డిపాజిట్ చెల్లించి మిగతా సైకమును వేలం తేదీ తరువాత 15 రోజులలోపు చెల్లించి ఆయుధముల తీసుకొని వెళ్ళవలెను. పాటలో గెలుపొందిన వారు మిగతా సైకమును 15 రోజులలోపు చెల్లించని యెడల ప్రాథమిక డిపాజిట్ సైకమును ప్రభుత్వమునకు స్వాధీన పరుచబడును. ఆయుధములను తిరిగి వేలం వేయుటలో ప్రభుత్వమునకు నష్టము వచ్చే యెడల అట్టి వ్యత్యాసంగల నష్టము మొదటి పాటదారు భరించవలెను.

నిబంధనల ప్రకారం అమ్మకం పన్ను వసూలు చేయబడును.

ఏ కారణముచూపక ఎక్కువ పాటదారు అయిన కాకపోయిన ఆయుధముల అమ్మకమును నిలిపివేయుటకు హైదరాబాద్ పోలీసు కమిషనర్ హక్కుకలిగియున్నారు.

(కె. రామకృష్ణచెట్టి, ఐ.పి.ఎస్.)

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్.

ఉల్లాసము, ఉత్సాహము, వినోదము

నేడే నేడే

మిస్-మి-నాట్

అద్భుత వినోద కార్యక్రమం

(బాంబే చలన చిత్రరంగంచే సమర్పించబడును)

స్టేజిపైన ప్రదర్శించు యీ ఉత్సవమును తిలకించుటకు పేక్షకులతో కలిసి పొండి!

నృత్య....సంగీత... ఇంద్రజాల....వినోదములు.

రవీంద్ర భారతి

నేడు సా: 3-30 మరియు 7-00 గం.

ప్రేక్షకుల నాకర్షించు నృత్య తారల

తసూజ

యొక్క ఆకర్షణీయమైన నృత్య భంగిమలు చూడండి:

(లతా మంగేష్కర్ గాత్రం) మహేష్‌కుమార్

యొక్క అధునాతన శాస్త్రీయమైన పాటలువిని ఆనందించండి.

(బొంబాయి చలనచిత్ర రంగంలో ప్రఖ్యాతి గాంచిన)

మనోహర్ కామత్

మహత్తర వినోదముతో కదుపుబ్బ నవ్వండి.

(స్టేజిపైన ఘాతములతో)

ప్రొఫెసర్: జగదీష్

భారతీయ ఇంద్రజాల నిపుణుని ప్రదర్శనలు తిలకించండి.

ప్రవేశరుసుము:- 10-00, 5-00, 3-00, 2-00

థియేటర్‌వద్ద ఉ॥ 9-00 గం. మొదలు బుకింగ్ తెరచియుంచబడును.

విద్యాభిలాషులకు ఆహ్వానం

శ్రీనివాసా కాలేజి ఆఫ్ కాంపిటీషన్స్

ప్రిన్సిపాల్, స్టాఫ్ మరియు విద్యార్థులందరు (భారతదేశంలో బహుళార్థసాధకమైన అసమాన విద్యాసంస్థ) తమ కాలేజి భవనముల (ఇంటి నెం. 4-5-882, బడీచావిడి సుల్తాన్ బజార్) ప్రారంభోత్సవమునకు మీ మిత్ర బృందంతో మిమ్ముల ఆహ్వానిస్తున్నారు.

డాక్టర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావు, ఎం. పి. చే

2-6-63 ఆదివారం సా॥ 6-0 గం॥ ప్రారంభోత్సవం జరుపబడును

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శి

శ్రీ దేవులపల్లి రామానుజరావు గారు

(A. A) అధ్యక్షత వహింద చెదరు.

Edited Printed and published by N. Neohm Reddy M. A. for the Golkonda publication Ltd at Golkonda printing press Hyderabad (A. P)